


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

గవర్నర్ ఆఫ్ ది 2023 అవార్డు పొందిన రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత్ దాస్‌కు హార్దిక అభినందనలు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# ప్రజాస్వామ్యానికి పట్టభద్రుల పట్టాభిషేకం



## జారుడు మెట్లపైకి వైసీపీ అరాచక పాలన



డాక్టర్ వేపాడ చిరంజీవిరావు
ఉత్తరాంధ్ర



కంచర్ల శ్రీకాంత్
రాయలసీమ తూర్పు

రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పట్టాభిషేకం జరిగింది. కత్తిమొనపై వేలాడుతున్న రాష్ట్ర భవిష్యత్ ను రాష్ట్రంలోని విద్యావంతులు కాపాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రమే ఈ రాష్ట్రాన్ని, భావితరాల భవిష్యత్ ను కాపాడగలరన్న బలమైన సంకేతాన్ని విజ్ఞులైన విద్యావంతులు జనబాహుళ్యానికి ఇచ్చారు. ప్రజాస్వామ్యాన్ని, పట్టభద్రులను అవమానించేలా, అధికార ' అహం ' ప్రదర్శించిన వైసీపీ కి సరైన సమయంలో కోలుకోలేని దెబ్బ తగిలింది. అధికార పార్టీ అరాచకాలకు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలబడటమే గాక, ఏవిధమైన ప్రలోభాలకు లొంగకుండా పట్టభద్రులు అరాచక పాలన అంతానికి

## కుప్పం మాదే.. పులివెందులా మాదే!

వైఎస్ అడ్డాలో జండా పాతిన తెలుగుతమ్ముళ్లు

పులివెందులలో వైసీపీకి దారుణ పరాభవం

వైసీపీ కంటే టిడిపి అభ్యర్థికి రెట్టింపు ఓట్లు

పోరాట యోధుడు భూమిరెడ్డి



భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి
రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల నియోజకవర్గం

వై నాట్ 175 అంటూ బీరాలు పలుకుతున్న వైసీపీ నాయకులది మేకపోతు గాంభీర్యమేనని స్పష్టమయింది. వైనాట్ 175 కాదు. హౌ పులివెందుల అనే పరిస్థితి ఉత్పన్నం అయింది. సింహం సింగిల్‌గా వస్తుంది. మీరు కూడా సింగిల్ గా రావాలంటూ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన నాయకులకు పట్టభద్రులు వైసీపీ VIIIలో

నాంది పలికారు. ఈ ఎన్నికల ఫలితాలతో అధికార పార్టీ పయనం జారుడుమెట్ల పైకి చేరుకుంది. ఈ ఎన్నికల ఫలితాలు రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంకేతంగా భావించవచ్చు. రాష్ట్రంలోని 9ఉమ్మడి జిల్లాల పరిధిలో 16 పార్లమెంటరీ నియోజకవర్గాలు, 108 అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన పట్టభద్రుల తీర్పు కావటంతో ఈ ఫలితాలకు VIIIలో

## గెలుపులో ప్రభావం చూపిన కొన్ని ప్రధాన అంశాలు

1. ఉన్నత విద్యార్హతలు, సచ్ఛీలత, వివాద రహితమైన అభ్యర్థుల ఎంపిక
2. చంద్రబాబు చాణక్యం. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి నిర్విరామంగా శ్రేణులకు చేసిన దిశానిర్దేశం
3. నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్రతో యువతలో పెరిగిన భరోసా
4. పతనం అంచున వున్న రాష్ట్ర భవిష్యత్‌ను చంద్రబాబు మాత్రమే కాపాడగలరని పట్టబద్రులు నిర్ణయానికి రావటం
5. టిడిపి లో రాష్ట్ర అధ్యక్షుని స్థాయి నుంచి క్షేత్రస్థాయిలో కార్యకర్త వరకు ప్రదర్శించిన అద్భుత పోరాట పటిమ
6. పట్టభద్రులు ప్రలోభాలకు లొంగకుండా, దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలవటం
7. రాజధాని మూడు ముక్కలాట వెనుక దాగిన కుట్రను విజ్ఞులైన విద్యావంతులు గ్రహించటం
8. నిరుద్యోగ సమస్య, ధరల పెరుగుదల, రాష్ట్రం అప్పులకుప్పగా మారటం వంటి అంశాలపై పార్టీ నిర్వహించిన బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి వంటి కార్యక్రమాల ప్రభావం
9. వివేకా హత్య నేపథ్యంలో వెలుగుచూస్తున్న వాస్తవాలతో తాము నమ్మిన నాయకుల నిజస్వరూపం ప్రజలంతా తెలుసుకోవటం
10. వైసీపీ నాయకులు చేస్తున్న దోపిడీ, దౌర్జన్యాలు, అరాచకాలతో విసిగి వేసారి పోవటం




## ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చరిత్రను తిరగరాసిన యువగళం!

- 14 నియోజకవర్గాల్లో 45రోజులపాటు సాగిన లోకేష్ పాదయాత్ర
- 577 కి.మీ. దూరం సుదీర్ఘంగా సాగిన యువగళం పాదయాత్ర
- 45రోజుల పాదయాత్రలో 25 కేసులు నమోదు చేసిన పోలీసులు
- అన్నివర్గాలను కలుస్తూ...నేనున్నానని భరోసా ఇచ్చిన యువనేత



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ జనవరి 27వతేదీన కుప్పంలో ప్రారంభించిన యువగళం పాదయాత్ర కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నెలన్నరపాటు సాగిన యువగళం పాదయాత్రకు ప్రజానీకం నుంచి I,II,III లో

ప్రత్యేకం

చైతన్యరథం

# ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చరిత్రను తిరగరాసిన యువగళం!



(మొదటిపేజి తరువాయి)

కనీవినీ ఎరుగని రీతిలో స్పందన లభించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో ఏ నాయకుడు చేపట్టని విధంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాల 45 రోజులపాటు 577 కిలోమీటర్ల దూరం కొనసాగిన యువగళం పాదయాత్రకు అడగడుగునా అన్నివర్గాల ప్రజలు నీరాజనాలు పలికారు. యువగళం పాదయాత్రలో వేలాదిమంది ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తమ సమస్యలను ఏకరువుపెట్టారు. ప్రతిఒక్కరినీ నేనున్నానన్న భరోసా ఇస్తూ సాగిన పాదయాత్రలో రాతపూర్వకంగా 530 విన్నపాలు వివిధ వర్గాల నుంచి అధినేతకు అందగా, మౌఖికంగా వేలాదిమంది తమ బాధలు చెప్పుకున్నారు. 82 ప్రాంతాల్లో వివిధసంఘాల ప్రతినిధులు తమ వినతులను అధినేతకు అందజేశారు. పాదయాత్ర దారిలో వివిధ సామాజికవర్గాలు, యువతీయువకులు, మహిళలు తదితరులతో 48చోట్ల ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖాముఖి సమావేశాల్లో ఆయావర్గాలు పడుతున్న ఇబ్బందులు, తెలుగుదేశంపార్టీ నుంచి వారు ఏం కోరుకుంటున్నారన్న అంశాలను ఆలకిస్తూ తాము చేయదలచుకున్నది ఏమిటో యువనేత స్పష్టంగా, సూటిగా చెబుతున్నారు. రాజకీయనేతల రోటీన్ ప్రసంగాలకు భిన్నంగా యువనేత నిర్వహించిన ముఖాముఖి సమావేశాల్లో ఆయావర్గాలు తమ మనోభావాలను తెలియజేస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యువనేత లోకేష్ నిర్వహించిన బహిరంగసభలకు జనం పోటెత్తగా, తిరుపతిలో యువతతో వినూత్నంగా నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి యువతీయువకులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎటువంటి ప్రచార ఆర్భాటాలకు తావీయకుండా యువనేత సాగిస్తున్న పాదయాత్రలో 80ఏళ్ల వృద్ధుల నుంచి ఎనిమిదేళ్ల బాలల వరకు ఉత్సాహంగా పాల్గొని యువనేతకు సంఘీభావం తెలిపారు. తమ కుటుంబసభ్యుడే ఇంటికి వస్తున్నట్లుగా దారిపొడవునా మహిళలు హారతులిస్తూ యువనేతకు అడగడుగునా నీరాజనాలు పలికారు. ముఖ్యంగా యువతీయువకులు వేలాదిగా యువనేతను అనుసరిస్తూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రతిరోజూ ఉదయం తన బసచేసే ప్రాంతానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అభిమానులను ఏమాత్రం నిరాశపర్చకుండా ఆప్యాయంగా పలకరిస్తూ సెల్ఫీలు దిగుతూ క్షేమసమాచారాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ దాదాపు వెయ్యిమంది తమను కలిసేందుకు వస్తున్నప్పటికీ ఓపిగ్గా అందరితో ఫోటోలు దిగుతున్నారు.



## అడుగడుగునా పోలీసుల అడ్డంకులు

యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న అనూహ్య



స్పందనతో ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. యువనేత ప్రచారరథం నుంచి నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. అయితే యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తనగళంగా రెట్టించిన ఉత్సాహంతో యువగళాన్ని విన్పిస్తున్నారు. కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభం మొదలు తంబళ్లనియోజకవర్గం వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తంగా 25పోలీసు కేసులు నమోదయ్యాయి. సగటున రెండురోజులకు ఒక కేసు చొప్పున బనాయించారంటే ప్రభుత్వం ఎంత నియతృత్వంగా వ్యవహరిస్తుందో అర్థంచేసుకోవచ్చు. ఇందులో యువనేత లోకేష్ పై 3కేసులు నమోదు చేశారు. ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్ తో సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేశారు. అయినా యువనేత ఏ దశలోనూ వెనక్కి తగ్గకుండా తమ గళాన్ని మరింత బలంగా విన్పిస్తూనే ఉన్నారు. చివరకు వైసిపి పెద్దలు ఏస్థాయికి దిగజారారంటే పీలేరులో బాణాసంచా కాల్చారని కూడా అక్కడి ఇన్ చార్జి నల్లారికిషోర్ కుమార్ రెడ్డి, మరికొందరిపై పోలీసులు 3కేసులు నమోదు



చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనకు ఇది పరాకాష్ట. యువనేత లోకేష్ తోపాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, కుప్పం ఇన్చార్జి మనోహర్, పలమనేరు ఇన్ చార్జి అమర్ నాథ్ రెడ్డి, చంద్రగిరి ఇన్ చార్జి పులివర్తి నాని, పీలేరు ఇన్ చార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలతో సహా పలువురి టిడిపి నేతలపై పోలీసులు తప్పుడు కేసులు నమోదుచేశారు.

## ప్రతి వంద కిలోమీటర్లకు ఓ వరం



యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రతి వందకిలోమీటర్ల మజిలీలో ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ... తాము అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో సంబంధిత అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటిస్తున్నారు. యువనేత పాదయాత్ర 8వరోజు పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యంలో 100కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా బంగారుపాళ్యంలో కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు శిలఫలకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా 16వరోజు జిడినెల్లూరు నియోజకవర్గం కత్తెరపల్లిలో 200 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో జిడి నెల్లూరులో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. 23వరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొండమానుపురం వద్ద యాత్ర 300 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అక్కడ 13 గ్రామాలకు తాగునీరందించే రక్షిత మంచినీటి పథకాన్ని అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో చేపడతామని ప్రకటించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. యువగళం పాదయాత్ర 31వరోజు 400 కి.మీ చేరుకున్నసందర్భంగా పాకాల మండలం నరేంద్రకుంట మజిలీలో ఆధునిక వసతులతో 10 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు శిలాఫలకం వేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో నరేంద్రకుంటలో పీహెచ్ సీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. 39వరోజు మదనపల్లి శివారు చినతిప్పసముద్రంలో పాదయాత్ర 500వరోజుకు చేరుకున్న సందర్భంగా మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజి ఏర్పాటుచేస్తామని ప్రకటించారు.

## పెద్దిరెడ్డి అండ్ కో దోపిడీ పర్వాన్ని ఎండగట్టిన యువనేత

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి సారథ్యంలో సాగుతున్న దోపిడీపర్వాన్ని యువనేత లోకేష్ తమ పాదయాత్రలో తూర్పార బట్టారు. ఎర్రచందనం మొదలు అక్రమ క్వారీయింగ్, ఇసుక తరలింపు, శివశక్తి డెయిరీ ద్వారా పాడిరైతుల దోపిడీ, మామిడి రైతులను బెదిరించి దోపిడీకి పాల్పడుతున్న తీరు, వందలాది ఎకరాల భూములను కొల్లగొడుతున్న విధానం

IIలో







చైతన్యరథం

# ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చరిత్రను తిరగరాసిన యువగళం!





(I తరువాయి)

తదితర అక్రమాలను ఆధారాలతో సహా యువనేత లోకేష్ తమ పాదయాత్రలో వెల్లడించారు. గత నాలుగేళ్లలో పెద్దిరెడ్డి కుటుంబం రూ.10వేల కోట్లరూపాయల దోపిడీకి పాల్పడిందని ప్రజలకు తెలియజెప్పారు. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు, సత్యవేడు, పుంగనూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాలను పెద్దిరెడ్డి కుటుంబం తమ అక్రమాలకు అడ్డాగా మార్చుకొంది. పీఎల్ఆర్ కంపెనీకి చెందిన టిప్పర్లలో గ్రావెల్, ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న తీరును లోకేష్ ప్రజల కళ్లకట్టారు. నగరిలో మంత్రిరోజా, ఆమె సోదరులు, చంద్రగిరిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన సోదరుడు, తిరుపతిలో కరుణాకర్ రెడ్డి, ఆయన పుత్రరత్నం అభినయ్ రెడ్డి, పలమనేరులో ఎమ్మెల్యే వెంకటగౌడ, చిత్తూరులో ఎమ్మెల్యే శ్రీనివాస్ సాగిస్తున్న దోపిడీ బాగోతాలను యువనేత పాదయాత్రలో ఎండగట్టారు.

సెల్ఫీ చాలెంజ్ తో ఉక్కిరిబిక్కిరి

యువనేత నారా లోకేష్ తమ హయాంలో తెచ్చిన పరిశ్రమల వద్ద సెల్ఫీలు దిగుతూ విసురుతున్న సవాళ్లకు అధికారపార్టీనేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. డిక్సన్, టిసిఎల్, జోహా కంపెనీల వద్ద సెల్ఫీలు దిగి నా హయాంలో తెచ్చిన పరిశ్రమలు ఇవి. మీరు ఏం తెచ్చారో చెప్పాలంటూ ప్రభుత్వానికి చాలెంజ్ చేశారు. ఇది ప్రజలను ముఖ్యంగా యువతీ యువకులను ఆకట్టుకుంటోంది. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ మూసివేసిన అన్నాక్యాంటీన్లు, దిశ పోలీస్ స్టేషన్, మద్యం దుకాణాల వద్ద సెల్ఫీ దిగుతూ పదునైన విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. మదనపల్లిలో జరిగిన సభలో ఎవరి హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో బహిరంగసభ చర్చకు రావాలని సవాల్



చేశారు. యువనేతకు సమాధానం చెప్పలేక ఆర్డీఓతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందంటూ నోటీసులు ఇప్పించి 12,13 తేదీల్లో నియోజకవర్గంలో ఉండకుండా చేశారు.

**నియోజకవర్గాల వారీగా గమనించిన ప్రధాన సమస్యలు**

● కుప్పం శాంతిపురంలో సందేమార్కెట్ లేదు, బాబూనగర్లో రోడ్డును మధ్యలో నిలిపివేశారు. పిఇఎస్ మెడికల్ కళాశాల వద్ద కురుబ, వాల్మీకి భవనాలు నిలిచిపోయాయి.

● పలమనేరు వి.కోటలో కైగల్ జలశయం పనులు నిలిపివేశారు. గతంలో నిధులు కేటాయించి భూసేకరణ



చేశాం. పట్టురైతులకు గతంలో సబ్సిడీలు నిలిపివేశారు. ప్రతి పనికి ఎమ్మెల్యే వెంకటౌడకు 10శాతం కమిషన్ ఇవ్వాలి.

● పూతలపట్టులో మామిడిరైతులు గిట్టుబాటు ధర సమస్య ఎదుర్కొంటున్నారు.

● చిత్తూరులో జిడీకాలనీ, లెనిన్ నగర్ బీడికార్మికులకు పక్కాగృహాలు, బీమా సౌకర్యం కల్పించాల్సి ఉంది. పేదలు ఇబ్బంది పడుతున్నారు. అన్నా క్యాంటీన్ ను పునరుద్ధరించాల్సి ఉంది. మామిడిరైతులకు కోల్డ్ స్టోరేజిలు కావాల్సి ఉంది. సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్ అవసరం.

● జిడి నెల్లూరు నియోజకవర్గం కడపగుంట తెల్లజిల్లేడు కళాకారులకు సబ్సిడీ రుణాలు కల్పించాల్సి ఉంది. బెల్లంరైతులను ప్రభుత్వం వేధిస్తోంది.

● నగరి నియోజకవర్గంలో చేనేతలకు మార్కెటింగ్ సమస్య ఉంది. గ్రావెల్, మట్టి, ఇసుక మాఫియాలతో ఇబ్బంది ఉంది. మంత్రి రోజా సోదరులు అక్రమ ఇసుక, ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ దోచేస్తున్నారు.

● సత్యవేడు నియోజకవర్గంలో నింద్రలో సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. హార్టికల్చర్ రైతులు డ్రిప్ పరికరాలు సబ్సిడీపై కోరుకుంటున్నారు.

● శ్రీకాళహస్తి నియోజకవర్గం రాజీవ్ నగర్ లో టిడ్కో గృహాల నిర్మాణం పూర్తిచేయాల్సి ఉంది. ఇక్కడ ముస్లింలు మైనారిటీ మహిళా రెసిడెన్షియల్ కళాశాల కోరుతున్నారు. మోదుగలపాలెం వద్ద స్వర్ణముఖినదిపై శాశ్వత ప్రాతిపదికన కాజ్ వేల నిర్మించాలి.

● తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆటోకార్మికులు తాగునీరు, టాయ్ లెట్ సౌకర్యాలతో ఆటోస్టాండ్లు కోరుతున్నారు. భవననిర్మాణ కార్మికులకు ఎటువంటి క్లెయిమ్ లు రావడం లేదు. చంద్రన్న బీమా పునరుద్ధరించాలి. తిరుపతిలో ఏ నిర్మాణం చేయాలన్నా ఎమ్మెల్యే అభినయ్ రెడ్డికి కమిషన్ ఇవ్వాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నారు.

● చంద్రగిరి నియోజకవర్గంలో యువత గంజాయి బానిసలుగా మారుతున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ అధికంగా ఉంది. నివారణకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఎమ్మెల్యే చెవిరెడ్డి సోదరుడి ఆధ్వర్యంలో అక్రమ క్వారీయింగ్, కబ్జాల పర్వం కొనసాగుతోంది.

● పుంగనూరు నియోజకవర్గంలో ముస్లింలు అక్రమ కేసులతో ఇబ్బందిపడుతున్నారు. నియోజకవర్గంలో భూకబ్జాల సమస్య అధికంగా ఉంది. పాడి, మామిడి రైతులను గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఇబ్బంది



పెడుతున్నారు.

● పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి బావమరిది హరీష్ రెడ్డి షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు. పెద్దిరెడ్డి కనుసన్నల్లో అక్రమ క్వారీయింగ్ చేస్తున్నారు.

● మదనపల్లి రూరల్ సిటిఎం చెరువుకు హంద్రీనీవా ద్వారా నీటి సౌకర్యం కల్పించాలి. వెయ్యిఎకరాల రైతులు ఈ చెరువు ఆయకట్టులో ఉన్నారు. మదనపల్లి బిటి కాలేజిని యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

● తంబళ్లపల్లిలో స్థానిక యువత ఇక్కడ పరిశ్రమలు రావాలని కోరుకుంటున్నారు. పెద్దిరెడ్డి సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి నేతృత్వం ఇసుక, గ్రావెల్ క్వారీయింగ్ యథేచ్ఛగా సాగుతోంది.

**పాదయాత్రలో లోకేష్ హామీలు**

**దళితులకు లోకేష్ హామీలు**

● అంబేద్కర్ విదేశీవిద్య, స్టడీసర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పునరుద్ధరణ.

● ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ప్రత్యేకంగా భూమి కేటాయింపు, ప్రత్యేక పారిశ్రామిక రాయితీలు.

● జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాల పునరుద్ధరణ.

● ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు, స్వయం ఉపాధికి పెద్దపీట.

● దళితులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన అధికారులపై చర్యలు, తప్పుడు కేసుల ఎత్తివేత.

● దళితులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాల ఏర్పాటు.

**ముస్లింలకు లోకేష్ హామీలు**

● టిడిపి అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు.

● వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం వక్ఫ్ బోర్డుకి జ్యుడిషియల్ అధికారాలు.

● మైనార్టీ కార్పొరేషన్ బలోపేతం. దామాషా పద్ధతిలో నిధులు, రుణాలు.

● జగన్ ప్రభుత్వం నిలిపేసిన రంజాన్ తోఫా, విదేశీ విద్య, దుల్హన్ పథకాలను తిరిగి ప్రారంభిస్తాం.

● ఇండస్ట్రియల్ క్లస్టర్స్ లో మైనార్టీలకు ప్రత్యేకంగా భూములు కేటాయించి పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన ఏడాది లో ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు.

● వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం వక్ఫ్ బోర్డు కి జ్యుడిషియల్ అధికారాలు.



● మైనార్టీ కార్పొరేషన్ బలోపేతం. దామాషా పద్ధతిలో నిధులు, రుణాలు.

● జగన్ ప్రభుత్వం నిలిపేసిన రంజాన్ తోఫా, విదేశీ విద్య, దుల్హన్ పథకాలను తిరిగి ప్రారంభిస్తాం.

● ఇండస్ట్రియల్ క్లస్టర్స్ లో మైనార్టీలకు ప్రత్యేకంగా భూములు కేటాయించి పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహం.

**బీసీలకు లోకేష్ హామీలు**

● స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు వైసీపీ ప్రభుత్వం 24శాతానికి తగ్గించిన రిజర్వేషన్లు మళ్లీ 34 శాతానికి పెంపు

III వ



# ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చరిత్రను తిరగరాసిన యువగళం!







(II తరువాయి)

● బీసీల రక్షణ కోసం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీ రక్షణ చట్టం.

● దామాషా పద్ధతిలో బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు కేటాయింపు.

● నిధులు ఉన్న బీసీ ఉపకులాల కార్పొరేషన్ల ఏర్పాటు.

● ఉప కులాల వారీగా కమ్యూనిటీ భవనాల నిర్మాణం.

● బీసీ విద్యార్థులకు విదేశీ విద్య పథకం అమలు.

● స్థానిక సంస్థల్లో జగన్ తగ్గించిన 10 శాతం రిజర్వేషన్లు తిరిగి పెంచుతాం.

● యాదవులకు మినీ గోకులాల నిర్మాణం. కురబలకు పచ్చిక బయళ్ల కేటాయింపు.

● వడ్డెర్ల వృత్తి పని కోసం క్వారీల కేటాయింపు.

● సత్యపాల్ నివేదిక మేరకు వడ్డెరలను ఎస్టీల్లో చేర్చే అవకాశం పరిశీలిస్తాం.

● తిరుమలలో రజకులకు బట్టల ఉతికే కాంట్రాక్ట్. రజకుల దోబీఘాట్లకు ఉచిత విద్యుత్.

● బీసీ, ఎస్సీ, ముస్లింలపై ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను ప్రత్యేక జీవో ద్వారా ఎత్తివేత.

● కురబల ఆరాధ్యదైవం కనకదాసు జయంతి అధికారికంగా నిర్వహణ.



● గొర్రెలు, గొర్రెల కాపరులకు బీమా సౌకర్యం.

● అధికారంలోకి వచ్చాక కంటెవారిపల్లెలోనూ సీఎఫ్సీ బిల్డింగ్ నిర్మించే ప్రయత్నం చేస్తాం.

● శాలివాహనుల,టెర్రాకోట ఉత్పత్తులను ప్రమోట్ చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం.

### నేతన్నకు లోకేష్ హామీలు

● పవర్ లూమ్‌కి ఉచితంగా 500యూనిట్ల ఉచిత విద్యుత్.

● చేనేత కార్మికులకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

● పట్టణాల్లో చేనేత కార్మికులకు ఉచితంగా టిడ్కో ఇళ్లు, కామన్ వర్కింగ్ షెడ్లు.

● గ్రామాల్లో చేనేత కార్మికులకు ఇళ్లు మరియు వర్కింగ్ షెడ్ల నిర్మాణం.

● చేనేత వస్త్రాలకు జిఎస్ టి తొలగిస్తాం. రాష్ట్రప్రభుత్వమే జిఎస్ టి భరిస్తుంది.

### యువతకు లోకేష్ హామీలు

● చంద్రన్న బీమా రూ.10లక్షలకు పెంపు.

● యువతకు ప్రత్యేక మ్యానిఫెస్టో

● ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహణ

● నేరుగా కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా ఫీజుల చెల్లింపు.

● 2025 నుండి యేటా జాబ్ కేలండర్ విడుదలతో ఖాళీ పోస్టుల భర్తీ

● టిడిపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రాష్ట్రానికి పెద్ద ప్రైవేట్ కంపెనీలు తీసుకొస్తాం.

● స్వయం ఉపాధి కోసం నియోజకవర్గం స్థాయిలో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు. సబ్సిడీ రుణాల అందజేత.

● కేజీ టూ పీజీ ఉచిత బస్ పాస్ సౌకర్యం.

● విదేశీ విద్య పథకం తిరిగి ప్రారంభం.

● మైనార్టీ బాలికలకు ప్రత్యేక కళాశాలలు.

● మెరుగైన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు.

### రైతులకు హామీలు

● కేంద్రంతో మాట్లాడి నరేగాతో అనుసంధానం.

● రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు

● రాయలసీమ రైతాంగానికి డ్రిప్ ఇరిగేషన్

● పంటలకు గిట్టుభాటు ధర

● టమోటా రైతులకు గిట్టుబాటు ధర

● అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో టమాటో రైతులకు భారంగా మారిన జాక్ పాట్ విధానం రద్దు.

● అన్ని పంటలకు స్థానికంగా మార్కెటింగ్ సదుపాయం

● జీరో బడ్జెట్ నాచురల్ ఫార్మింగ్ విధానం పునరుద్ధరణ.

● పశుగ్రాసం, ఫీడ్ కు సబ్సిడీ.

● గోపాలమిత్రల పునరుద్ధరణ.

● మినీ గోకులాల పున:ప్రారంభం.

● పాడి పరిశ్రమకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం.

● ప్రమాదాల్లో చనిపోయిన ఆవులు, గేదెలకు ఇన్సూరెన్స్ పై నిర్ణయం.

### పాదయాత్రలో ప్రజలకు ఇతర హామీలు

● డీకేటీ పట్టాల విషయంలో కర్ణాటక విధానాలు అమలు.

● కార్పెంటర్లకు అవసరమైన విధంగా షెడ్ల నిర్మాణం

● ఆటో యూనియన్ బోర్డు ఏర్పాటు

● సౌకర్యాలతో ఆటో స్టాండ్ల ఏర్పాటు

● చంద్రన్న బీమా పున:రుద్ధరణ, బీమా మొత్తం రూ.10లక్షలకు పెంపు.

● అన్న క్యాంటీన్ పునరుద్ధరణ

● పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి నిత్యవసర సరుకుల ధరలు తగ్గింపు

● షరతులు లేకుండా ఫించన్లు, రేషన్ కార్డులు మంజూరు.

● ఆధార్, రేషన్ కార్డుల కోసం అధికారుల చుట్టూ తిరగకుండా మొబైల్ కు వచ్చేలా ఏర్పాట్లు

● హంద్రీనీవా పనులు అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోపూర్తి.

### మహిళలకు హామీలు

● మహిళల గొప్పతనం, త్యాగాలను చాటి చెప్పేందుకు కేజీ టు పీజీ విద్యతో పాఠ్యాంశాలు.

● ఈశాన్య రాష్ట్రాల తరహాలో మహిళల భద్రతకు ప్రత్యేక విధానాల అమలు.

● అభయ హస్తం పథకం పునరుద్ధరణ.

### స్థానిక హామీలు

● తిరుపతిలో స్పోర్ట్ యూనివర్సిటీ.

● మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు. ప్రత్యేక యూనివర్సిటీకి కృషి.

● మదనపల్లి టమోటా మార్కెట్ దత్తత.

● కుప్పం నియోజకవర్గంలో సండే మార్కెట్ కోసం స్థలం కేటాయింపు

● కుప్పం నియోజకవర్గం శాంతిపురంలో ఆర్టీసీ బస్టాండు ఏర్పాటు

● ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్

● పంటలపై ఏనుగుల దాడి నిరోధానికి కరెంటు ఫెన్సింగ్ ఏర్పటు

● హంద్రీనీవా బ్రాంచి కెనాల్ త్వరగా పూర్తి చేసి సాగునీరు

● 175 నియోజకవర్గాల్లోనూ మైక్రో యూనిట్ క్లస్టర్ల ఏర్పాటు

● పలమనేరు నియోజకవర్గం, వి.కోటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు

● తిరుపతిలో ముస్లింలకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ కాలేజీ ఏర్పాటు

● ప్రజల నుండి వైసీపీ నేతలు లాక్కున్న భూములు తిరికి ప్రజలకు అప్పగింత

● మామిడి రైతులను ఆదుకునేలా చర్యలు, మార్కెటింగ్ సదుపాయాలు.

● కులాలకతీతంగా పేదరికంలో ఉన్నవారందరికీ ఇళ్ల నిర్మాణం.

● సగర కులస్తులకు దామాషా ప్రకారం నిధుల కేటాయింపు.

● పీలేరులో చిరు వ్యాపారస్తులకు మార్కెట్ ఏర్పాటు

● టీడీపీ అధికారంలోకి వచ్చాక మైనారిటీలకు ఇచ్చిన రిజర్వేషన్ హామీలను నిలబెట్టుకునేలా బాధ్యత

● APISC ద్వారా పీలేరు, కలికిరిలోని 3000 ఎకరాల భూమిని రిజర్వేషన్ ద్వారా మైనారిటీ, బడుగు బలహీన వర్గాలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు కేటాయింపు.

● APNRT పున:నిర్మాణంతో పాటు కేరళ మోడల్ తో స్టాట్యూటరీ పవర్ కల్పన.

● అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అప్పగింత

● రేణిగుంటలో వన్యకుల క్షత్రియులకు 5ఎకరాల భూమి.

● మదనపల్లిలో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు.



● మదనపల్లిలో టమోటా రైతుల కోల్డ్ స్టోరీజీలు ఏర్పాటు చేస్తాం.

● మదనపల్లిలో షాదీమహల్ నిర్మాణం పూర్తిచేస్తాం.

● నీరుగట్టువారిపల్లి చేనేత వస్త్రాలకు బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యం.

● నీరుగట్టువారిపల్లి చేనేతలకు హౌసింగ్ కం షెడ్స్ ఇళ్లనిర్మాణం, కామన్ వర్క్ షెడ్ల నిర్మాణం.

● తంబళ్లపల్లి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇస్తాం.

● తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు..



# నాడు బిల్డప్ బాబాయ్... నేడు ప్రజలను హింసించే పులకేసి!



**ప్రజల్లో వ్యతిరేకత బయటపడుతుందనే యువగళం గొంతునొక్కే కుట్ర**
**డబ్బులిచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ల ఓట్లు కొనగలిగావా?**
**తాడేపల్లి ప్యాలెస్ కు తాళాలేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి!**
**రాష్ట్రంలో తాలిబాన్ తరహా పాలన అవసరమా...ఆలోచించండి**
**జగన్ పని అయిపోయింది... రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే!**
**45రోజులపాటు బిడ్డలా ఆదరించిన చిత్తూరుప్రజలకు ధన్యవాదాలు**
**ములకలపల్లి బహిరంగసభలో యువనేత నారా లోకేష్**

ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో జగన్ బిల్డప్ బాబాయ్ మాదిరి ఎడాపెడా హామీలిచ్చి సిఎం అయ్యాక హామీలు నెరవేర్చకపోగా రకరకాలు ప్రజలనెత్తిన భారాలు మోపుతూ హింసించే పులకేసి మాదిరిగా తయారయ్యారని టిడిపి యువనేత నారా లోకేష్ దుయ్యబట్టారు. తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకలచెరువులో 45వరోజు పాదయాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడుగడుగునా తన గొంతునొక్కేందుకు ప్రయత్నించినా 45రోజులపాటు తనను కన్నబిడ్డలా ఆదరించిన చిత్తూరు జిల్లా ప్రజలకు యువనేత కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు చూశాక యువగళాన్ని ఎందుకు అడ్డుకోవాలని చూశారో నాకు అర్థమైంది.

**ప్రజావ్యతిరేకత బయటకు రాకూడదనే...!**

ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేక బయటకు వస్తుందనే ఉద్దేశంతోనే యువగళం గొంతునొక్కాలని కుట్రపన్నారు. కోట్లాదిప్రజల ఆశీస్సులతో కొనసాగుతున్న యువగళాన్ని అడ్డుకోవడం నీ తరం కాదని అన్నారు. డబ్బుతో ఏమైనా చేయొచ్చని భ్రమపడుతున్నావ్... పట్టభద్రుల ఎన్నికల్లో 3స్థానాలను గెలవబోతున్నాం... గ్రాడ్యుయేట్ ఓటర్లను డబ్బుతో కొనగలిగారా అని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ కు తాళాలేసే రోజు దగ్గర్లోనే ఉంది, సిద్ధంగా ఉండాలన్నారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తో రాష్ట్రంలో సైకిల్ హవా మొదలైంది. జగన్ పని అయిపోయింది. రాబోయేది టిడిపి ప్రభుత్వమే. జనవరి 27 నుండి కుప్పం నుండి పాదయాత్ర ప్రారంభమై 45 రోజుల్లో 577 కి.మీ పాదయాత్ర చేశాడు మీ లోకేష్. ప్రజలు పడుతున్న బాధలు నేరుగా తెలుసుకున్నాను. లోకేష్ ను ఆపడానికి వెయ్యి మంది పోలీసులా? నా మైకు, సౌండ్ సిస్టం, స్టూలు కూడా చివరకు లాక్కున్నారు. బ్రదర్ జగన్ నువ్వు గట్టిగా అయితే నా పాదయాత్ర వెళ్లే దారిలో షాపులు మూయించగలవు ఏమో...యువగళం పాదయాత్ర కు రాకుండా జనాల్ని ఆపడం నీ తరం కాదు. నేను ముందే చెప్పా సహకరిస్తే పాదయాత్ర...అడ్డుకుంటే దండయాత్ర. మై డియర్ జగన్..నేను తగ్గేదే లేదు. ప్రజల ఆశీస్సులతో యువగళం మరింత వేగంగా దూసుకెళ్తోంది. రాష్ట్రంలో యువతను మత్తులో దించే తాలిబాన్ తరహా పాలన అవసరమా ప్రజలంతా ఆలోచించాలి.



**ఇలాంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా?**

ఒక తల్లి తన కూతురు గంజాయికి బానిస అయ్యింది. బయటకు పంపడానికి కూడా భయం వేసి ఇంట్లో పెట్టి తాళం వేసాను అని చెప్పినప్పుడు నాకు కన్నీరు ఆగలేదు. పన్నుల భారం, ఆకాశానికి చేరిన నిత్యావసర సరుకుల ధరలతో బ్రతకడం కష్టంగా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేసినప్పుడు పేదల రక్తాన్ని పీల్చే ముఖ్యమంత్రి మనకి అవసరమా అనిపించింది. ఇక్కడ యువత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వెళ్తున్నామని చెప్పినప్పుడు నాకు చాలా బాధ కలిగింది. ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని అసమర్ధ ముఖ్యమంత్రి మనకి అవసరమా? .మామిడి. చెరుకు. టమాటో. వేరు శనగ రైతుల పడుతున్న కష్టాన్ని కళ్లారా చూసాను. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేని రైతు వ్యతిరేక ప్రభుత్వం మనకి అవసరమా అనిపించింది. బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో భేటీ అయ్యాను. వైసిపి పాలనలో వాళ్ళు ఎదుర్కున్న వేధింపులు గురించి తెలుసుకున్న తరువాత మనం జగన్ పాలనా లో ఉన్నామా లేక తాలిబాన్ పాలనలో ఉన్నామా అనే డౌట్ వచ్చింది.

**పాదయాత్రలో జగన్ వేరు... సిఎం అయ్యాక వేరు!**

పాదయాత్ర చేసిన జగన్ వేరు, సీఎం అయిన జగన్ వేరు. పాదయాత్ర లో జగన్ ఒక బిల్డప్ బాబాయ్. సీఎం జగన్ హింసించే పులకేశి. యువతకు బిల్డప్ బాబాయ్ బీభత్సమైన హామీలు ఇచ్చాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రతి ఏడాది 6,500 పోలీసు ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా డీఎస్సి అని ఊదరగొట్టాడు. అధికారంలోకి వచ్చాక హింసించే పులకేశి చేసింది ఏంటి? ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా పిల్లలు చదువుకుంటే ఎక్కడ ఉద్యోగాలు ఇవ్వాలో అని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎత్తేసాడు. ఎయిడెడ్ స్కూల్స్ నాశనం చేసాడు. పీజీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ కట్ చేసాడు. విదేశీ విద్య క్లోజ్ చేసాడు. పాదయాత్ర చేసినప్పుడు మహిళలకు బిల్డప్ బాబాయ్ అనేక హామీలు ఇచ్చాడు. మద్యపాన నిషేధం, 45 ఏళ్లకే ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీ మహిళలకు పెన్షన్, దిశ చట్టం, ఎంత మంది పిల్లలు ఉన్నా అమ్మఒడి ఇస్తానని హామీ ఇచ్చాడు. హింసించే పులకేశి చేసింది ఏంటి? జే బ్రాండ్లు తెచ్చి మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టాడు. అమ్మఒడి ని అర్ధఒడి చేసాడు. పెన్షన్ మాటే లేదు. దిశ పేరుతో మోసం తప్ప చట్టం లేదు.

**రూ.3వేల పెన్షన్ ఇచ్చాడా?**

పాదయాత్ర చేసినప్పుడు వృద్ధులకు బిల్డప్ బాబాయ్ 3 వేల పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చాడు. హింసించే పులకేశి చేసింది ఏంటి? 250 పెంచి ఒక్కో అవ్వాతాత దగ్గర 18000 కొట్టేసాడు. 6 లక్షల పెన్షన్లు కట్ చేసాడు. పాదయాత్ర చేసినప్పుడు రైతులకు అనేక హామీలు ఇచ్చాడు బిల్డప్ బాబాయ్. రైతు రాజ్యం, 3500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి. టమాటో రైతులకు కచప్ ఫ్యాక్టరీలు, కోల్డ్ స్టోరేజీలు అన్నాడు. 13,500 రైతు భరోసా అన్నాడు. హింసించే పులకేశి చేసింది ఏంటి రైతు భరోసా లో 6వేలు కట్ అంటే ఒక్కో రైతు నుండి 30 వేలు స్వాహా. డ్రిప్ ఇరిగేషన్ కి ఇచ్చిన సబ్సిడీ సున్నా? ఆఖరికి రైతుల మెడకు మీటర్ల రూపంలో ఉరి తాడు వేస్తున్నాడు. ఉద్యోగస్తులకు, పోలీసులకు అనేక హామీలు ఇచ్చాడు బిల్డప్ బాబాయ్. వారంలో సిపిఎస్ రద్దు అన్నాడు. పోలీసులకు అన్ని బెనిఫిట్స్ ఇస్తాం అన్నాడు. హింసించే పులకేశి చేసింది ఏంటి? ఒకటో తారీఖున జీతం ఇచ్చే దిక్కు లేదు. పోలీసులకు 4 సరెండర్స్ పెండింగ్ పెట్టాడు. 8 టిఏ,డిఏ లు పెండింగ్.

**అన్నీ తగ్గిస్తానని పెంచుకుంటూ పోతున్నాడు!**

ఎన్నికల ముందు బిల్డప్ బాబాయ్ అన్ని తగ్గించేస్తా అన్నాడు. హింసించే పులకేశి ఎం చేసాడు అన్ని పెంచుకుంటూపోయాడు. ఇసుక ధర, పెట్రోల్, డీజిల్ ధరల్లో దేశంలోనే నంబర్1, ఆర్టీసీ ఛార్జీల బాదుడు,ఇంటి పన్ను, చెత్త పన్ను, నిత్యావసర సరుకుల ధరలు ఇలా అన్ని పెంచుకుంటూ పోతున్నాడు. ఎన్నికల ముందు మైనార్టీలకు బిల్డప్ బాబాయ్ అనేక హామీలు ఇచ్చాడు. ఇస్లామిక్ బ్యాంక్, దుల్హన్ లక్ష అన్నాడు. హింసించే పులకేశి చేసింది ఏంటి? మైనార్టీలను వేధిస్తున్నారు. అబ్దుల్ సలాం ని వెంటాడి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. స్కూల్ లో టాపర్ గా ఉన్న మిస్బా ని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. బిల్డప్ బాబాయ్ దళితులకు అనేక హామీలు ఇచ్చాడు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అన్నాడు. హింసించే పులకేశి దళితులకు కరెంట్ షాక్ ఇచ్చి పిచ్చోళ్ళు అనే ముద్ర వేస్తున్నాడు.

**రాయలసీమకు శనిలా దాపురించారు!**

బిల్డప్ బాబాయ్ రాయలసీమ బిడ్డని అన్నాడు. హింసించే పులకేశి రాయలసీమ కు శని లా తయారయ్యాడు. రెండు సార్లు కడప ఉక్కు ఫ్యాక్టరీ కి శంకుస్థాపన చేసాడు. ముందు 20 వేల మందికి ఉద్యోగాలు అన్నాడు. ఇప్పుడు 6 వేల మందికి అంటున్నాడు. రెండు సార్లు చేసిన శంకుస్థాపన కోసం సొంత మీడియా కి 30 కోట్లు ప్రకటనలు ఇచ్చాడు. 30 పైసలు కూడా కడప స్టీల్ ఫ్యాక్టరీ కోసం ఖర్చు చెయ్యలేదు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. రిలయన్స్, అమరరాజా వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 62 మంది చనిపోయారు. వారిని పట్టించుకోకుండా గాలికొదిలేశాడు. ఇదేనా రాయలసీమపై ప్రేమంటే?





# నాడు బిల్డప్ బాబాయ్... నేడు ప్రజలను హింసించే పులకేసి!





(IV తరువాయి)

**తాగుబోతు ఎమ్మెల్యేతో తంబళ్లపల్లికి తిప్పలు**

తంబళ్లపల్లె నియోజకవర్గంలో మూడు టీలు బాగా ఫేమస్ ఆ మూడు టీలు ఏంటో మీకు తెలుసా? తంబళ్లపల్లె, తాగుబోతు ఎమ్మెల్యే, తాలిబాన్ పరిపాలన. మీ ఎమ్మెల్యే నాన్ లోకల్, ఏదో చేస్తాడు అని భారీ మెజారిటీతో గెలిపించారు. ఆయన మాత్రం నిత్యం తాగి తిరుగుతాడు.ఎక్కడ పడిపోతాడో తెలియదు. అలాంటి ఎమ్మెల్యే ఉండటం ప్రజలకు అవమానం. మీ ఎమ్మెల్యే కి జగన్ గారి జే బ్రాండ్లు అంటే భయం అందుకే నియోజకవర్గానికి వచ్చి కర్ణాటక బోర్డర్ కాబట్టి కర్ణాటక మద్యం తాగి సొంత ఊరు పుంగనూరుకి వెళ్ళిపోతారు. కురబలకోట మండలం అంగళ్లులో ద్వారకానాథరెడ్డి డీకేటీ, ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల భూములను 400 ఎకరాలు ఆక్రమించారు. వీటి విలువే 2వేల కోట్ల రూపాయలు. భూములు కొట్టేయడంలో తాగుబోతు ఎమ్మెల్యే ది డిఫరెంట్ స్టయిల్. ఆఖరికి రైతులను కూడా వదలడు. వీళ్ల అనుచరులే రైతుల మీద ఏదో ఒక కంప్లైంట్ ఇస్తారు. గతంలో ముదివేడు ఎస్సైగా గతంలో పనిచేసిన సుకుమార్ రెచ్చిపోయేవాడు. స్టేషన్ కి పిలిచి చిత్రహింసలు పెట్టి భూమి తాగుబోతు ఎమ్మెల్యే కి అమ్మాలి అని బెదిరించడం, వినకపోతే చిత్రహింసలు పెట్టడం. పోలీసుల సహకారంతో వేధించి 20 లక్షలు రేటు ఉన్న భూమిని రెండు మూడు లక్షలకు కొట్టేస్తారు. దీనికి నియోజకవర్గ ప్రజలు ముద్దుగా ఒక పేరు పెట్టారు ఆ పేరేంటో తెలుసా? 'బలవంతపు అంగీకార పత్రం'. ఇందులో వైకాపా నాయకులు కూడా బాధితులే.

**డికెటి భూములను కూడా వదల్లేదు!**

కాండ్లమడుగు క్రాస్ నుంచి కంటేవారిపల్లెకు వెళ్లే దారిలో ఎమ్మెల్యే బావమరిది 25 ఎకరాల డీకేటీ, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అందులో గెస్ట్ హౌస్ కూడా కట్టారు. ఈ భూమి విలువ 10 కోట్ల రూపాయలు. ములకలచెరువు ఎంపీడీవో ఆఫీస్ కు సమీపంలో ఎమ్మెల్యే 10 ఎకరాలు ఆక్రమించి లేఅవుట్ వేశారు ఈ భూమి విలువ ఐదు కోట్ల రూపాయలు. ములకలచెరువు మండల కేంద్రంలో రోడ్డును అనుకుని ఉన్న 50 ఎకరాల డీకేటి, ప్రభుత్వ భూమిని ద్వారకానాథ రెడ్డి తన బినామీల పేరిట రాయించుకున్నారు.దీని విలువ 20 కోట్ల రూపాయలు. తంబళ్లపల్లెలోని మల్లయ్య కొండ కింద రైతులకు చెందిన 82 ఎకరాల భూమిని ఎమ్మెల్యే బెదిరించి లాక్కున్నారు. రైతుల నుంచి బలవంతంగా సంతకాలు తీసుకున్నారు. ఇదే విషయమై రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అడిగితే ఆలయ అభివృద్ధి కోసం భూమిని తన బాబాయి కొన్నాడని చెప్పారు. భూములు లాక్కున్నది దేవుడు కోసమా? లేదంటే మీ కుటుంబం కోసమా? అని తంబళ్లపల్లె ప్రజలు ఎవరిని అడిగినా చెబుతారు. ఒక్క తంబళ్లపల్లె మండలంలోనే ఎమ్మెల్యే ద్వారకానాథ రెడ్డి, ఆయన అనుచరులు 200 ఎకరాల భూమిని మింగేశారు. ఇలాంటి ఎమ్మెల్యే మనకు అవసరమా?

**గుడిలో లింగాన్ని కూడా మింగేశాడు!**

పాపాఘ్ని నది నుంచి ఎమ్మెల్యే ద్వారకానాథ రెడ్డి, ఆయన అనుచరులు రోజుకు 100 టిప్పర్లలో ఇసుకను బెంగళూరుకు తరలించి పాపాఘ్ని నదిని దోచేశారు. ఒక్క ఇసుక ద్వారానే రోజుకు మీ ఎమ్మెల్యే కోటి రూపాయలు సంపాదిస్తున్నారు. రెండేళ్లలో ఇసుక పైనే 500 కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారు. ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి గుడిని, గుడిలో లింగాన్ని కూడా మింగేశాడు. మల్లయ్య కొండను అభివృద్ధి చేస్తానంటూ పాత దేవుడి విగ్రహాన్ని ఏం చేశారనేది ఇప్పటివరకూ ఎవరికీ తెలియలేదు. ఎమ్మెల్యే గారు మీరేమైనా చెబుతారా? లేదంటే తాగిన మత్తులో ఎక్కడైనా విసిరేశారా? తంబళ్లపల్లె నియోజకవర్గంలో రోడ్డు వేయాలన్న, విస్తరించాలన్నా, చిన్న గుంత పూడ్చాలన్నా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్టు సంస్థ తప్ప ఎవరూ చేయకూడదు. తాగుబోతు ఎమ్మెల్యే అక్రమాలను ఎవరైనా ప్రశ్నిస్తే సాయంత్రానికి ఇంటి పైకి జేసీబీలను పంపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు ఇచ్చే బహుమతి ఇదా?

**ప్రాజెక్టు పూర్తికాకుండానే బిల్లులు!**

కురబలకోట మండలం శీతివారిపల్లె వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన సొంత సంస్థ పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఒక రిజర్వాయర్ నిర్మిస్తోంది. రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఒక్క రూపాయి పరిహారం కూడా ఇవ్వకుండా పనులు చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారు. పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ మాత్రం పనులు పూర్తికాకుండానే చేసినట్టు రికార్డుల్లోకి ఎక్కిస్తూ సాధ్యమైనంత తొందరగా బిల్లులు తెప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే భూములు కోల్పోయిన రైతులందరికీ పరిహారం ఇస్తాం. తాగుబోతు ఎమ్మెల్యే అక్రమాలను నిలదీసినందుకు దళిత జడ్జి రామకృష్ణ పై ఏకంగా దేశద్రోహం కేసు పెట్టించిన ఘనత పెద్దిరెడ్డి కుటుంబానిదే. రామకృష్ణ తమ్ముడు రామచంద్ర పై కూడా ద్వారకానాథరెడ్డి మనుషులు దాడి చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో పేదలకు పట్టెడం పెట్టాలన్నా పోలీసుల అనుమతి తీసుకోవాలంట? గతంలో ఎప్పుడైనా మనం ఇటువంటి పరిస్థితి చూశామా? ద్వారకానాథరెడ్డి అనుచరులు కర్ణాటక మద్యం, డీజిల్ అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.

**వారిని ఓడించండి... పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది!**

తంబళ్లపల్లికి పరిశ్రమలు తేవాలని ప్రజలు అడుగుతున్నారు..పాపాల పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఓడిస్తే పరిశ్రమలు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటాం. హంద్రీనీవా పనులు 90 శాతం టీడీపీ పూర్తి చేసింది. కానీ 10 శాతం పనులు నాలుగేళ్లుగా చేయలేదు. టీడీపీ గెలిచిన మొదటి సంవత్సరంలో హంద్రీనీవా పూర్తి చేస్తాం. మదనపల్లి మార్కెట్ యార్డును ఈ లోకేష్ దత్తత తీసుకుంటాడు. కశ్చప్ ఫ్యాక్టరీ, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తాం. తాగుబోతు ఎమ్మెల్యే పార్టీకి చెందిన జెడ్పీటీసీ భర్త నిలదీస్తే జిల్లా నుండి బహిష్కరించారు. రేపు వచ్చేది మేమే మిమ్మల్ని రాష్ట్రం నుండి బహిష్కరించేది మేమే.




**చర్చకు ఇప్పుడైనా నేను సిద్ధం!**

45 రోజులుగా జిల్లాలో చూస్తున్నా..క్యాన్సర్ లా జిల్లాను పెద్దిరెడ్డి కుటుంబం పీడిస్తోంది. జిల్లాలో మైన్, వైన్, శాండ్, ల్యాండ్..ఎక్కడ చూసినా పీఎల్ఆర్ వాహనాలే ఉంటున్నాయి.ప్రజా ధనాన్ని ఎలా దోస్తున్నారో ఆలోచించాలి. రూ.10 వేల కోట్లు పెద్దిరెడ్డి కుటుంబం దోచుకుంది. పాపాల మిథున్ రెడ్డికి అభివృద్ధిపై సవాల్ చేస్తే..పోలీసులతో ఎన్నికల్ కోడ్ ఉందని తెల్లవారు జామును 4 గంటలకు అధికారులను, పోలీసులను పంపిచాడు. చట్టంపై ఉన్న గౌరవంతో బయటకు వెళ్తే లోకేష్ భయపడి వెళ్లాడని చంకలు గుద్దుకున్నారు. మళ్లీ వచ్చి నేను సవాల్ చేస్తే.. నేను పార్లమెంట్ కు వెళ్లానని మిథున్ రెడ్డి అంటున్నాడు. ఏం చేస్తావ్ పార్లమెంట్ లో.? రెండు సార్లు ఎంపీగా గెలిచావు..ఒక్క సంస్థైనా రాజంపేకు తీసుకొచ్చావా? పాపాల మిథున్ రెడ్డీ నీకు ధైర్యం ఉంటే రా..నేను ఎప్పుడైనా సిద్ధమే. మీలాగా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోం. మీసం మెలేసి చెప్తున్నా..భయం నా బయోడేటాలో లేదు. మనం వీరోచితంగా పోరాడాలి..2019 నుండి 2024 వరకు కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టిన అధికారుల తోలు తీసే బాధ్యత నేను తీసుకుంటా.

**ఉమ్మడి చిత్తూరు ప్రజల రుణం తీర్చుకుంటా!**

పాపాల పెద్దిరెడ్డి ఆధిపత్యం కోసం మదనపల్లిని జిల్లా కాకుండా చేశారు. మదనపల్లి కేంద్రంగా పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లి, పీలేరును కలిపి జిల్లా చేస్తాం. చిత్తూరు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నా, నాకు రక్షణగా ప్రజలు నిలబడ్డారు. బంగారుపాళ్యం, పీలేరులో అడ్డుకుంటే వైసీపీ నేతల పళ్లు రాలగొట్టారు. ప్రజలే వాళ్లను తరిమికొడుతున్నారు. జగన్ నీది ఖాకీ పాలన..నాది ప్రజా ఆదరణ. వచ్చేది సైకిల్..ఏపీ సీఎంగా ఉండేది చంద్రబాబే. 45 రోజుల పాదయాత్రలో మీరు ఆశీర్వదించారు.. దీవించారు...మీ రుణం తీర్చుకుంటా. పాదయాత్రను జయప్రదం చేసి ప్రజలు, కార్యకర్తలు, పోలీసులుకు నా ధన్యవాదాలు. పోలీసుల సమస్యలు తీర్చేది కూడా మా ప్రభుత్వమే. 2024లో తంబళ్లపల్లి గడ్డపై పసుపుజెండా ఎగురవేయాలని పిలుపునిస్తున్నా




చైతన్యరథం

# కౌంటింగ్ కేంద్రాలల్లో రౌడీల చొరబాటు

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి టిడిపి అధినేత చంద్రబాబు లేఖలు



కౌంటింగ్ సెంటర్స్‌లో భద్రత పెంచడం తో పాటు...నిబంధనలు అమలు అయ్యేలా చూడాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి రాసిన లేఖలో కోరారు. అనంతపురం కౌంటింగ్ సెంటర్‌లో వైసీపీ రౌడీల చొరబాటు ఘటనను ఆయన లేఖలో ప్రస్తావించారు.

**లేఖలో పేర్కొన్న అంశాలు:-**

● ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అధికార వైసీపీ అక్రమాలు, ఉల్లంఘనలకు పాల్పడుతోంది.

● వైసీపీ మూకలు అక్రమ పద్దతుల ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తునారు.

● అనంతపురంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్‌ల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు ప్రయత్నించారు.

● నిన్న రాత్రి 10.30 గంటల ప్రాంతంలో వైసీపీ గూండాలు ఎలాంటి పాసులు లేకుండా అక్రమంగా కౌంటింగ్ సెంటర్ లోకి వెళ్లి అలజడి సృష్టించారు.

● టీడీపీ కౌంటింగ్ ఏజెంట్లపై దాడి చేసి కౌంటింగ్ స్టేషన్‌లో గందరగోళం సృష్టించారు.

● పోలీసులు రౌడీలను అరెస్టు చేయకుండా టీడీపీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్ ధనంజయరెడ్డిని అరెస్టు చేశారు.

● ఓటమిని నుంచి బయటపడడానికి వైసీపీ నేతలు కౌంటింగ్ స్టేషన్‌పై దాడికి పాల్పడ్డారని తెలుస్తోంది.

● ఎన్నికల్లో గెలుపొందేందుకు ఇలాంటి అక్రమాలు వైఎస్ఆర్‌సీపీ గూండాలకు అలవాటుగా మారాయి.

● అధికార వైఎస్సార్‌సీపీ ఒత్తిడి కారణంగా ఎన్నికల సిబ్బంది చట్ట ప్రకారం విధులు నిర్వర్తించలేకపోతున్నారు.

● ఈ నేపథ్యంలో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల్లో తక్షణమే భద్రతను పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా

● ఎన్నికల పరిశీలకులు కౌంటింగ్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా చూడాలి పశ్చిమ రాయలసీమ కౌటింగ్ కేంద్రంలో కొంతమంది వ్యక్తులు పోలీసుల మంటూ లెక్కింపు కేంద్రాల్లో, పరిసరాల్లో తిరిగినట్టు తెలిసింది.

● అధికారులు, పోలీసుల సహాయంతో ఎన్నికల్లో ఏ విధంగానైనా గెలుపొందాలని వైసిపి నాయకులు ప్రయత్నించారని, మరో రెండు లేఖల్లో చంద్రబాబు నాయుడు వివరించారు.

● ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సక్రమం గా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి

● ఎటువంటి పాసులు, గుర్తింపు కార్డులు లేకుండా కౌంటింగ్ స్టేషన్‌లో చొరబడిన వైసిపి అనుచరుల వీడియోను లేఖకు జత చేసిన టీడీపీ అధినేత

### అనంతపురం కౌంటింగ్ సెంటర్‌కు ఇతర ప్రాంతాల వ్యక్తులు

**- సీఈఒకు చంద్రబాబు మరో లేఖ**

అనంతపురం కౌంటింగ్ సెంటర్‌కు ఇతర ప్రాంతాల వ్యక్తుల తరలించారని, కౌంటింగ్ ప్రతి రౌండ్లో ఏజెంట్ సంతకం తీసుకోవలసిన అవసరం ఉందని ఆయన మరో లేఖలో సూచించారు.

**లేఖలో అంశాలు:-**

■ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు అంతరాయం కలిగించేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోంది.

■ అనంతపురంలోని కౌంటింగ్ సెంటర్ కు పులివెందులతో పాటు పలు ఇతర ప్రాంతాల నుంచి వైసీపీ తమ కార్యకర్తలను తరలిస్తోంది.

■ వైసీపీ కార్యకర్తలు, గూండాలు, బయట వ్యక్తుల ద్వారా కౌంటింగ్ సెంటర్ వద్ద అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.

■ పట్టభద్రుల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి ఓడిపోయే పరిస్థితి వస్తే వెంటనే గొడవలు సృష్టించి కౌంటింగ్ ను అడ్డుకోవాలనేది వారి పన్నాగం.

■ తక్షణమే అదనపు భద్రతా బలగాలను మోహరించి కౌంటింగ్ సెంటర్ వద్ద తగు రక్షణ కల్పించాలి.

■ ఓట్ల లెక్కింపులో ప్రతి కౌంటింగ్ టేబుల్ స్థాయి నుంచి %=ూ% టేబుల్ లెవెల్ వరకు కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు పొందడం లేదని తెలిసింది.

■ దీని వల్ల తుది ఫలితాల ప్రకటనలో అవకతవకలకు అవకాశం ఉంటుంది.

■ కౌంటింగ్ ఏజెంట్ల అందరి నుంచీ ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ షీట్ లపై సంతకాలు తీసుకోవాలి.

■ తుది ఫలితాల్లో అవకతవకలను నివారించడానికి పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రధాన కౌంటింగ్ ఏజెంట్ల నుంచి ప్రతి రౌండ్‌లోనూ ధృవీకరణ సంతకాలు తీసుకోవాలి.

# కన్నాతో వినుకొండ వైసిపి నేతల భేటీ

వినుకొండకు చెందిన వైసిపి ముఖ్య నేతలు కొందరు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణని కలుసుకున్నారు. వినుకొండ వైసిపి లో బలమైన సామాజిక వర్గం కాపు సామాజిక వర్గం నుండి మున్సిపల్ కౌన్సిలర్ గంధం కోటేశ్వరరావు సోదరుడు గంధం సుబ్బారావుతో పాటు దాదాపు 40 మంది కాపు నేతలు, కొంతమంది బీసీ నాయకులు కన్నాతో భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించినట్లు సమాచారం. కన్నా ఇచ్చిన భరోసాతో త్వరలో తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకునేందుకు సిద్ధమైనట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా అధికార పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న గంధం కుటుంబ సభ్యుడు కన్నాను కలవడం నియోజకవర్గ రాజకీయాలలో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్ణ అమర



సైదారావు, వినుకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్యాల శ్రీనివాస్, నాగేశ్వరరావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో మార్పునకు ఈ తీర్పు నాంది

**- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**




ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర ప్రజలు ఎటువైపు ఉన్నారో అర్థం అయిందని, రాష్ట్రంలో మార్పుకు ఈ తీర్పు నాంది అవుతుందని మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు తెలిపారు. పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎన్నికల్లో కూడా టీడీపీ నే గెలుస్తుందని ఆయన అన్నారు. అనంతపురం కౌంటింగ్ సెంటర్ లో చివరి నిముషంలో అక్రమాలతో, అలజడితో గెలవాలని వైసిపి ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు. ప్రజా తీర్పును హుందాగా అంగీకరిస్తే జగన్, ఆయన ప్రభుత్వానికి కూడా గౌరవంగా వుంటుందని పేర్కొన్నారు. అక్రమ మార్గాల ద్వారా ఫలితాని తారుమారు చెయాలని చూస్తే జగన్ మరింత అభాసు పాలవ్వడం ఖాయమన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త అప్పు: జీవీ రెడ్డి



రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం మరో రూ.1,760 కోట్లు కొత్తగా అప్పు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఎఫ్ఆర్‌బిఎం పరిధి దాటి అప్పు తీసుకురావటం ఇది ఐదోసారి ఆయన అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పుల మొత్తం రూ.89,618 కోట్లకు చేరిందని ఆయన వివరించారు.

చైతన్యరథం



కమలాపురం పట్టణంలో 20వ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీల నరేంద్ర టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇంచార్జి పుత్తా నరసింహా రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరారు. స్థానిక గ్రామ చావిడి వద్ద నుండి నరేంద్ర ఇంటి వరకు భారీ సంఖ్యలో మహిళలు, యువకులు టీడీపీ పార్టీ లో చేరారు.



## ఉత్తరాంధ్ర ద్రోహి జగన్: మాజీ మంత్రి కోండ్రు

రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని పాతాళంలోకి నెట్టిన ఉద్యోగులకు, గ్రాడ్యుయేట్ ఓటర్లకు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఇంచార్జి కోండ్రు మురళీమోహన్ కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ఉత్తరాంధ్ర ను మరో ముప్పై ఏళ్ల వెనక్కు నెట్టిన నాయకులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి పట్టభద్రులు ఉద్యోగులు తగిన బుద్ధి చెపుతున్నారని భవిష్యత్ ఎన్నికలకు పునాది ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు అని కోండ్రు ఒక ప్రకటన విడుదల చేశారు, అనంతరం రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విజయోత్సవ సంబరాలు జరుపుకుని బాణాసంచా కాల్చి పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ చేపట్టి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## జగన్ పై పెరుగుతున్న వ్యతిరేకత: పాతర్ల రమేష్



సీఎం జగన్‌పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమే ఎమ్మెల్సీ ఎన్నికలు ఫలితాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుట్ర రాజకీయాలు ఆర్థిక ప్రలోభాలకు పటుభద్రుల ఓటర్లు వైసీపీ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పారని ఆయన తెలిపారు. వైసిపి అధికార మదంతో వైసీపీ నేతలకు ఓట్లు హక్కు అనే ఆయుధం ద్వారా పటుభద్రులు వైసీపీ ప్రభుత్వానికి చుక్కలు చూపించారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు పాలన కోసం... ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? అని ఎదురుచూస్తున్నారని తెలిపారు. సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన ఏకైక మొనగాడు చంద్రబాబేనని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఒక సంకేతం పటుభద్రులు జగన్‌కు కనువిప్పు కలిగించారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి హవా స్పష్టంగా కనిపించిందని ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నాయకులలో జోష్ పెరిగిందన్నారు.

## జగన్ ఢిల్లీ పర్యటన దేనికి ?: ధూళిపాళ్ల

జగన్ ఆకస్మికంగా ఢిల్లీకి ఎందుకు వెళ్లారంటూ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ట్వీట్ చేశారు. వివేకా కేసు... నోటీసులకు భయపడే జగన్ ఢిల్లీ వెళ్లారని ధూళిపాళ్ల ట్వీట్‌లో పేర్కొన్నారు. ఆ ట్వీట్‌లో ధూళిపాళ్ల నాలుగు ఆప్షన్లు ఇచ్చారు. బాబాయ్ కేసులో కంగారుపడి, ఎంపీ అరెస్టుపై కలవరపడి, కొత్త నోటీసులకు భయపడి.. గూగుల్ టేకొటుకు తత్తరపడి అంటూ ట్విట్టర్లో ఓటింగ్ నిర్వహించారు.

# పాడేరులో టిడిపి సంబరాలు

### కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టిన నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడా చిరంజీవి రావు గెలుపుతో పాడేరు నియోజకవర్గం పాడేరు మండలతెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి శుక్రవారం గిరిజనుల ఇలవేల్పు ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి కి ప్రత్యేక పూజాలు నిర్వహించిన అనంతరం మోదకొండమ్మ గుడి ఆవరణలో కేక్ కట్ చేసి మిఠాయిలు కార్యకర్తలకు. నాయకులకు పంచిపెట్టారు. ఈ గెలుపు వైయస్సార్ పార్టీకి చెంప పెట్టని, ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ గెలుపుతో వైఎస్ఆర్ పార్టీకి, ఫ్యాన్ రెక్కలు విరిగి పడిపోవడమే కాకుండా ప్రజల్లో ఒక చైతన్యం ఏర్పడి మంచికి పట్టం కట్టే రోజులు సమయం ఆసన్నమవుతుందన్నారు. మూడు రాజధానులతో మభ్యపెట్టిన ఉపాధ్యాయులు ఉద్యోగులు మేదవులు పట్ట బద్రులు మేదవి పాత్ర మేధావులకు ఎనుకునే పాత్రలో మేధవి పాత్ర పోషించారనేదాంట్లో సందేహమే లేదన్నారు. రాజకీయాలు విలువలతో కూడినటువంటి రాజకీయం చేస్తే శాశ్వతంగా ఉంటుంది తప్ప కక్ష సాధింపులు అనిసివేసే ధోరణిలతో రాష్ట్ర ప్రజలందరి విసుగెత్తి ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమయపాలన సూచించారని, ఆమె తెలిపారు. అంతేకాకుండా సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి వ్యతిరేక గాలి : తెనాలి శ్రావణ్ కుమార్



రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీల ఎన్నికల విషయంలో టీడీపీ విజయం మరువలేదని, వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు, అక్రమాలు చేసినా పట్టభద్రులు సరైన తీర్పు ఇచ్చారని అని తెనాలి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపు సందర్భంగా గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యులు సంబరాలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు లేవు, అభివృద్ధి లేదు, హత్యలు, హత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలకు నిలయంగా ఏపీ మారింది. రూ.13 లక్షల కోట్ల రూపాయలతో పరిశ్రమల అనుమతి తీసుకున్నామని వైసీపీ ప్రభుత్వ బూటకపు మాటలు ప్రజలు నమ్మలేదు కాబట్టే ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారు. రైతులకు డబ్బులు వేశామని చెబుతూ తెనాలిలో భారీఎత్తున బహిరంగ సభలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వ్యతిరేక గాలులు వీస్తున్నాయన్నారు. టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ఏపీలో ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపటం ఖాయమని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో వైసీపీని ఇంటికి పంపటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టాబత్తిన శ్రీనివాసరావు . దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, రావిపాటి సాయికృష్ణ, మన్నవ వంశీకృష్ణ, వేములకొండ శ్రీనివాసరావు, బొబ్బిలి రామారావు, మద్దిరాల గంగాధర్, మేకం సైదయ్య గుడిమెట్ల దయారత్నం, దాసరి రమణ, మల్లెంపూడి శ్రీనివాస్, కసుకుర్తి తదితరులు పాల్గొన్నారు.

## కుల,మతాలకు అతీతంగా ప్రజలకు మంచి చేయడమే నా లక్ష్యం



కుల, మతాలకు, అతీతంగా సమాజంలోని ప్రతి ఒక్కరికి మంచి చేయడమే తన లక్ష్యమని టిడిపి నేత వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ఎన్టీవో హెూం ప్రాంగణంలో మైనార్టీ సోదరులతో వెనిగండ్ల రాము ఆత్మీయ సమావేశాన్ని గత గురువారం రాత్రి నిర్వహించారు. పట్టణంలోని మైనార్టీ పెద్దలు, టిడిపి నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గోపిరెడ్డి ముందు నీ స్థాయి ఏంటో తెలుసుకో: మన్నవ మోహనకృష్ణ



అమాయక ప్రజలను దోపిడీకి గురిచేస్తూ నరసరావుపేటను అరాచక శక్తులకు అడ్డాగా మార్చిన శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముందు నీ స్థాయి ఏంటో తెలుసుకుంటే మంచిదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, నరసరావుపేట నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహనకృష్ణ హితవు పలికారు. కోట్లాది ప్రజల అభిమాన నటుడు, నాయకుడైన నందమూరి బాలకృష్ణని విమర్శించే అర్హత నీకు లేదన్న విషయం తెలుసుకుంటే బాగుంటుందని వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం గుంటూరు జెకెసి నగర్లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... గోపిరెడ్డి ప్రజల్లో నీ స్థానం, స్టామినో ఏమిటో బాలకృష్ణ స్థాయి, స్టామినో ఏంటో నరసరావుపేట ప్రజలతోపాటు బాలకృష్ణని అభిమానించే మీ నాయకుడు జగన్‌ను అడిగి తెలుసుకోవాలని సూచించారు. కోట్లాది రూపాయలతో క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా పేదప్రజలకు సహాయం అందించే బాలకృష్ణకు... ఎమ్మెల్యేగా నరసరావుపేట ప్రజలను దోచుకున్న నీకు పోలికేంటని మోహన కృష్ణ నిలదీశారు. సాధారణ ప్రజలను సైతం సొంత కుటుంబంలో భావించే బాలకృష్ణకు, ఓట్ల కోసం సొంత పార్టీ కార్యకర్తలకు కూడా ద్రోహం చేసే నీకు, నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందనే విషయం తెలుసుకోవాలన్నారు.

చైతన్యరథం

మొదటి పేజీ తరువాయి..

## కుప్పం మాదే.. పులివెందులా మాదే!

అధినేత సొంత ఇలాకాలోనే గట్టిగా బుద్ధి చెప్పారు. సింహంలా కాకుండా అంతకంటే బలీయమైన టిడిపి ఓటరు ఒంటరిగా వెళ్లి పువెందుల లోనే తొడగొట్టి జండా పాతేసాడు. కుప్పంలోనూ మాదే గెలుపు అంటూ విర్రవీగిన వారి కొమ్ములు విరిచేశారు. కుప్పం మాదే.. పులివెందులా మాదే.. అంటూ రొమ్మువిరిచి వైఎస్ అడ్డా లో తెలుగు పతాక ప్రతిష్టించారు. రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో టిడిపి అభ్యర్థికి వైసీపీ అభ్యర్థికంటే రెట్టింపు ఓట్లు రావటం సంచలనం కగించిం. అదే కుప్పంలో ఏకంగా 5రెట్లు ఆకంగా ఓట్లు సాంచారు. కుప్పంలో టిడిపి అభ్యర్థికి 5,528 ఓట్లు, వైసీపీ కి 1,090 ఓట్లు లభిస్తే, పులివెందులలో టిడిపి అభ్యర్థికి 4,323 ఓట్లు, వైసీపీ అభ్యర్థికి కేవలం 2,120 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో రెండు చోట్లా అకార పార్టీకి దారుణ పరాభవం తప్పలేదు. కుప్పంలో చంద్రబాబు మీద ప్రజామానం చెక్కుచెదరలేదని స్పష్టం అయితే, పులివెందులలో వైఎస్ కుటుంబంపై వివేకా హత్య నేపథ్యంలో వెలుగుచూస్తున్న వాస్తవాలు తీవ్రప్రభావం చూపాయన్న విషయం ప్రస్ఫుటం అయిం. దీంతో దశాబ్దాలుగా వైఎస్ అడ్డా గా వున్న పులివెందుల గడ్డ పై తెలుగుదేశం పతాక రెపరెప లాడెందుకు మరెంతో సమయంలేదన్న విషయం అవగతం అయిం. అందుకు ఎమ్మెల్సీ బీటెక్ రవి తో పాటు, టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వారిని వెన్నంటే వున్న టిడిపి శ్రేణులను ప్రత్యేకంగా అనందించాల్సిందే.

మొదటి పేజీ తరువాయి..

## ప్రజాస్వామ్యానికి పట్టభద్రుల పట్టాభిషేకం

మూడొంతులు కు పైగా అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రజల తీర్పు ఏవిధంగా వుండనున్నదో ఈ ఎన్నిక ద్వారా స్పష్టం అయింది. ఈ ఫలితాలు టిడిపి శ్రేణులకు మంచి టానిక్ లా పనిచేశాయి.    ఉత్తరాంధ్రలో డాక్టర్ వేపాడ చిరంజీవిరావు, రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గాలలో టిడిపి అభ్యర్థులు గా నిపిన డాక్టర్ వేపాడ చిరంజీవి రావు, కంచర్ల శ్రీకాంత్ లు ఇరువురూ ఉన్నత విద్యావంతులు కావటంతో పాటు, విద్యారంగంలో వున్నవారే. రాయలసీమ పశ్చిమ నియోజకవర్గంలో అభ్యర్థి గా నిపిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పోరాట యోధుడిగా నిచారు. సిఎం సొంత ఇలాకాలో భూమిరెడ్డి చూపిన అద్భుత పోరాట పటిమ, రాష్ట్రవ్యాప్తంగా వున్న టిడిపి శ్రేణులకు స్ఫూర్తిని, మనోధైర్యాన్ని నింపింది. మొత్తం మీద పట్టభద్రుల ఎన్నికల ఫతాలు 2024 ఎన్నికలలో టిడిపి సాధించనున్న అప్రతిహత విజయానికి సూచిక అనటంలో సందేహం లేదు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపుతో అవినీతి వైకాపాకు సమాధి

**- మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు**

ఈ రాష్ట్రంలో చంద్రబాబు లాంటి సమర్ధుల పాలనే ప్రజలు కోరుకుంటున్నారు..అవినీతి అరాచకాలపై పునాదులు వేసుకున్న అధికార వైకాపా పార్టీకి ఈ రాష్ట్రంలో ఇక నూకలు చెల్లాయని రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానుందని ప్రస్తుతం జరిగినటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఉత్తరాంధ్ర పట్టభద్ర నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాలరెడ్డి ల గెలుపు పధంలో ముందుకు సాగుతున్న కౌంటింగ్ ఇందుకు నిదర్శనమని, జగన్ ప్రభుత్వానికి మంచి గుణపాఠం నేర్పిందని ఆయన అన్నారు.

## టీడీపీ నేతలపై అక్రమ కేసులు

ర్యాలీలకు అనుమతులు లేదంటూ ఎన్నికల నిబంధన ఉల్లంఘించారని టీడీపీ నేతలపై పోలీసులు కేసులు నమోదు.  చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్‌తో పాటు 29 మంది టీడీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. కుప్పం మున్సిపల్ కమిషనర్ రవిరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌పై చంద్రబాబు పర్యవేక్షణ



టీడీపీ పోటీ చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. కౌంటింగ్ కేంద్రాల్లో నిబంధనల అమలు, అక్రమాల నివారణపై జిల్లా అధికారులకు, ఎన్నికల అధికారులకు చంద్రబాబు ఫోన్ చేశారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎమ్‌కే మీనా, అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ , ఎస్పీ ఫకీరప్పలతో టీడీపీ అధినేత ఫోన్‌లో మాట్లాడారు. అనంతపురం కౌంటింగ్ సెంటర్‌లోకి ఎటువంటి పాసులు లేకుండా చొరబడి... టీడీపీ వారిపై దాడులకు దిగిన వైసీపీ శ్రేణులపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్ చివరి దశలో పెద్ద ఎత్తున అక్రమాలకు వైసీపీ సిద్ధమైందని ప్రధాన ఎన్నికల అధికారి మీనాకు చంద్రబాబు ఫిర్యాదు చేశారు. కౌంటింగ్ ప్రక్రియలో లోపాలు లేకుండా, కౌంటింగ్ సెంటర్ల వద్ద నిబంధనలు పూర్తిగా అమలయ్యేలా చూడాలని కోరారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలు, ఎన్నిక బాధ్యులకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల టీడీపీ విజయోత్సవ సంబరాలు



ఉత్తరాంధ్ర టీడీపీ ఎమ్మెల్సీ గా సుమారు 30వేల ఓట్లకు పైగా మెజారిటీతో గెలవబోతున్న సందర్భంగా ముందుగా శ్రీ వేపాడ చిరంజీవరావు గారికి శృంగవరపుకోట నియోజవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి %డ% మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారు మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి శ్రీ కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ గారు సూచనలు మేరకు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను) గారు ఆధ్వర్యంలో స్థానిక దేవి గుడి దగ్గర ప్రత్యేక పూజలు చేసి, నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద భారీ బాణాసంచా కాలుస్తూ,   విజయోత్సవ ర్యాలీ చేస్తూ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరము కొత్తవలస మండలం, కొత్తవలస తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు, స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. పట్టణ ప్రజలకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అందరూ మిఠాయిలు పంచుతూ, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సవ సంబరాలను పండుగ లాగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, టిడిపి విశాఖ పార్లమెంట్ బీసీ కమిటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, నక్కారాజు రాము, టీడీపీ విశాఖ పార్లమెంట్ తెలుగు యువత కార్యానిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, గొంప దుర్గ ఉమేష్, పొట్నూరు వెంకట రత్నాజీ, ఇమంది దేముడుబాబు, దన్నిన వెంకటరమణ, తెలుగుయువత అప్పలరాజు, కొత్తవలస మండలములో అన్ని గ్రామాల నుండి ఉత్తరాంధ్ర టీడీపీ ఎమ్మెల్సీ విజయానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బూత్ ఇంఛార్జ్, బూత్ ఏజెంట్స్ లకు మరియు ఇతర అనుబంధ కమిటీలు, వివిధ హెూదాల్లో ఉన్న  టీ.ఎన్.ఎస్.ఎఫ్, ఐటీడీపీ, తెలుగుయువత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనంతపురం జెఎన్‌టియులో జరుగుచున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సరళిని, సమస్యలపైన జిల్లా తెదేపా నాయకులతో సమావేశమైన పరిటాల శ్రీరామ్ , పరిటాల సునీతమ్మ.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అప్పులుతెస్తున్న సొమ్ముని రాష్ట్రంకోసం, ప్రజలకోసం కాకుండా సొంతానికి వాడుకుంటున్నారు. దాని ప్రభావమే ప్రజలకు ఆదాయం తగ్గిపోయి, పేదరికం పెరగడానికి కారణం.

- నిమ్మక జయకృష్ణ, పాలకొండ నియోజకవర్గ ఇంచార్జి

# అభివృద్ధి నిల్ - అప్పులు ఫుల్- సంక్షోభంలో రాష్ట్రం

## - రాష్ట్ర బడ్జెట్ పై తెదేపా జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

జిల్లా అభివృద్ధి కోసం నిధులు కేటాయింపు చేయడంలో జిల్లా ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుకు, మూలధన ఖర్చులకు పొంతన ఉండటం లేదన్నారు. ఉత్తరాంధ్రలో నీటి పారుదల ప్రాజెక్ట్ లు కోసం రూ. 100 కోట్లు కేటాయిస్తే పూర్తి అయ్యే ప్రాజెక్ట్ లను కూడా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. జిల్లా సాగునీటి ప్రాజెక్టులైన తారక రామతీర్థ సాగర్ కు రూపాయి కేటాయించకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్థక శాఖలను నిర్వీర్యం చేశారని అన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు 26 శాతం తగ్గించామనడం అంతా బోగస్ అని. పెట్టుబడి ధరలు పెరగడం, పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆరోపించారు. యువతకు నైపుణ్య శిక్షణ తరగతులకు నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు.



ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులలో కొత్త విధించడం దళిత వర్గాలకు తీవ్ర అన్యాయం చేయడమే అని విమర్శించారు. సుమారు 3 లక్షల మందికి అమ్మ ఒడిలో కోతపెట్టడం జరిగిందన్నారు. ప్రజల నుండి ప్రత్యక్ష పన్నులు వసూలు చేసే వాటా 24 శాతం పెరగడం, ద్రవ్యలోటు 3.8 శాతానికి పెరగడం వలన సామాన్య ప్రజలపై పన్నులు భారం తీవ్రంగా పడుతుంది. మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధి, యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడంలో ఘోరంగా విఫలమైన ఈ అసమర్థ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి రాష్ట్రాన్ని సంక్షోభంలో పడేసిందని విమర్శించారు.

# పసలేని బడ్జెట్ : యనమల రామకృష్ణుడు



బడ్జెట్ లో ఎలాంటికొత్తదనం లేదని, 2023-24 బడ్జెట్ గవర్నర్ ప్రసంగాలు చూస్తే, వైసీపీ ప్రభుత్వం ఆఖరిఏడాదిలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వలేదని తేలిపోయిందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. గత నాలుగు బడ్జెట్లలో అనుసరించిన పంథానే అనుసరించిందని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే జగన్ ప్రభుత్వం కేపిటల్ ఎక్సెపెండేచర్‌కు పెడుతున్నఖర్చు చాలాతక్కువని ఆయన అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "జగన్ ప్రభుత్వం ఏటాప్రవేశపెట్టే బడ్జెట్లలో అంకెలు ఘనంగా చూపుతూ, ఖర్చుమాత్రంచాలా తక్కువ పెట్టడంవల్లే రాష్ట్రంలో ఫిజికల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ దెబ్బతిన్నదని, దాన్నిమెరుగు పరచడానికి కూడా తాజాబడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆయన వాపోయారు. పోయినసారి కేపిటల్ ఎక్స్ పెండేచర్ కు రూ.33వేలకోట్ల పైచిలుకు బడ్జెట్లో పెట్టారు. కానీ రూ.7వేలకోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. కేపి టల్ ఎక్స్ పెండేచర్ కు ఖర్చుపెట్టేదానిలో కొంతజీతాలకు పోతోందని దాన్ని బట్టి ఫిజికల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు పెడుతున్నఖర్చు చాలా తక్కువనే చెప్పాలన్నారు. ఫిజికల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడంలో వైసీపీప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే చెప్పాలి. చివరిగా ఎన్నికలఏడాదిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ వస్తుంది. కాబట్టి ఇప్పుడు ప్రవేశపెట్టిందే ఈ ప్రభుత్వానికి లాస్ట్ బడ్జెట్ దీనిలోనే అన్నిశాఖలకు అత్తెసరు కేటాయింపులతో సరిపెట్టారని ఆయన అన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహంచేసినట్టు, పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో నిరూపితమైందని, జగన్ మనీపాలిటిక్స్, మజిల్ పవర్ పైనే ఆధారపడుతున్నాడు. ఆరెండూ కూడా పనిచేయవనిచెప్పడానికి తాజాఫలితాలే నిదర్శనం. భవిష్యత్ లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆరెండూ పనిచేయవు. నీరోచక్రవర్తి క్రూడ్, మ్యాడ్ ఎంపరర్. అతను తల్లినే చంపించాడు. అలాంటి రాజులుకూడా ప్రజలతిరుగుబాటుకు బలయ్యారు. ఎంతక్రూరత్వం ప్రదర్శించినవారైనా ప్రజాస్వామ్యంలో పతనంకావాల్సిందే. ప్రజల్ని, ప్రతిపక్షాలను లేకుండా చేయాలని చూస్తున్న జగన్ కు కూడా అదేగతి పట్టనుంది. రాజధాని అంశం కోర్టులో ఉంటే, దానిగురించి ముఖ్యమంత్రి ఎలా మాట్లాడతారని, న్యాయవ్యవస్థ అనేది స్వతంత్రవ్యవస్థ. చట్టాలన్నా, రాజ్యాంగమన్నా ప్రభుత్వానికి లెక్కలేదని, ముఖ్యమంత్రి ఎక్కడున్నాడు అనేది అనవసరం. కానీ రాజధాని అనేది ఒక్కటే ఉంటుందని, పార్లమెంట్ లో ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ను మారిస్తేతప్ప, రాజధాని మార్చడం కుదరదు. కోర్టులు కూడా అదేచెబుతున్నాయన్నారు.

రాజధాని మార్చడం అనేది ఎట్టిపరిస్థితుల్లో సాధ్యంకాదు. ఉత్తరాంధ్రప్రాంతం చాలాప్రశాంతమైనది, అక్కడ ఉండేవారు అంతా ఎక్కువ మధ్యతరగతివారే. అలాంటిప్రాంతంలో భూకబ్జాలు చేయ డం, దోపిడీ, రౌడీయిజానికి పాల్పడితే, ప్రజలు ఊరుకుంటారా? తమప్రశాంతతను వైసీపీ ప్ర భుత్వం భగ్నంచేసిందన్న ఆవేదన, బాధ ఉత్తరాంధ్రవాసుల్లో ఉన్నాయి. దానిప్రభావమే ఎమ్మెల్సీఎన్నికల్లో అధికారపార్టీ ఓటమి. అప్పులుచేయడాన్ని తాముతప్పుపట్టడంలేదు.. ఆ సొమ్ముతో అభివృద్ధిచేసి, తిరిగిఆధాయం వచ్చేలా చేయాలి. కానీ ఈ ప్రభుత్వం అప్పులు తెచ్చి, సొంతానికి వాడుకుంటే, ఆభారం ప్రజలపైపడదా? ప్రజలపై విపరీతంగా పన్నులేస్తూ, విద్యుత్, ఆర్టీసీఛార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచగా వచ్చినసొమ్ము, ఇసుక, మద్యం, మైనింగ్ ద్వారా వస్తున్న సొమ్మును ఏంచేస్తున్నారు" అని యనమల ప్రశ్నించారు.



విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ విజయోత్సవాలు. పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రెస్ మీట్‌లో మాట్లాడుతున్న దృశ్యం.

# జగన్‌ను ప్రజల నమ్మరు : జలీల్ ఖాన్

ఉత్తరాంధ్ర, రాయలసీమ ఎమ్మెల్సీఎన్నికల్లో తెలుగుదేశం గెలుపుపై ప్రజలు స్వచ్ఛందంగా సంబరాలు చేసుకుంటున్నారని, జగన్ వచ్చేఎన్నికల్లో 175 స్థానాలు ఎలా గెలుస్తాడో చెప్పాలని, ముఖ్యమంత్రి, మంత్రులకు ఏమాత్రం సిగ్గుశరం ఉన్నా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహిస్తూ పదవులనుంచి వైదొలగాలని మాజీఎమ్మెల్యే జలీల్ ఖాన్ డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీగెలుపుపై బొత్స, ధర్మాన, తమ్మినేని ఏం సమాధానం చెబుతారని, ముగ్గురూ తక్షణమే వారి పదవులకు రాజీనామాలు చేయాలని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రలో టీడీపీ గెలుపుతో వారి మతిభ్రమించింది. ధర్మానప్రసాదరావు, బొత్స కుటుంబాలు ఏం వ్యాపారాలు చేసి కోట్లుకొల్లగొట్టారని వారి కుటుంబాలు భూఆక్రమణలతో వేలకోట్లు కొట్టేశారని ఆయన అన్నారు. తమ్మినేని అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టీడీపీ ప్రభుత్వం రాగానే ముగ్గుర్ని రోడ్డుపై నిలబెట్టి, దోచేసింది అంతా కక్కిస్తామని. బొత్స, ధర్మాన, తమ్మినేనికి రోషం, పౌరుషం ఉంటే తక్షణమే పదవులకు రాజీనామాచేయాలన్నారు. అవినాశ్ రెడ్డిని సీబీఐ వారు మూసేస్తున్నారని తెలిసే, జగన్ ఢిల్లీ వెళ్లి ప్రధానిని, అమిత్ షాను బతిమాలుకున్నాడని" జలీల్ ఖాన్ ఎద్దేవాచేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఎన్నికలని తొలి విజయంగా భావించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలి. చంద్రబాబును సీఎంగా చేసేదాకా పోరాడదాం

– ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిదే విజయం

– ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి బడేటి చంటి



సీఎం వైఎస్ జగన్‌ను, వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఏ స్థాయిలో అసహ్యించుకుంటున్నారో ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్పష్టమైందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. రానున్న ఎన్నికలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాంది అని, టిడిపి విజయ దుందుభి మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏలూరు 45వ డివిజన్ ఆదివారపుపేట శివాలయం దగ్గర నుండి బడేటి చంటి పాదయాత్ర చేపట్టారు. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని, అప్పుడు అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తామని ఆయన భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలు తిరగబడితే ఫలితం ఎలా ఉంటుందో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అర్థమైందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంపాలుచేసేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడినా ప్రజలు తెలుగుదేశం పార్టీ పక్షానే ఉన్నారన్న వాస్తవం నిరూపితమైందన్నారు. సీఎంగా జగన్ వచ్చిన తర్వాత సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని, ప్రతిక్షణం బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నివర్గాలను మోసం చేసి తన పబ్బం గడుపుకున్న జగన్మోహన్ రెడ్డికి మేధావులు సరైన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు.

# ప్రజా సమస్యలపై గళం నొక్కలేరు : నిమ్మల



శాసనసభలో ప్రజా సమస్యల పై గళం వినపడకుండా తనను సస్పెండ్ చేసినందున అసెంబ్లీ వెలుపల ప్రతిరోజూ ప్రజా సమస్యలపై నిరసన గళం వినిపిస్తానని నిమ్మల రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర మినహా మిగిలిన జిల్లాల్లో తూర్పు కాపులకు కేంద్ర ప్రభుత్వ ఓ బిసి రిజర్వేషన్ అందక పోవడంపై శాసనసభ వెలుపల ప్లేకార్డుతో నిలువ కాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తామని అయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా తూర్పు కాపులకు రాష్ట్ర బిసి రిజర్వేషన్ ఇస్తుండగా కేంద్ర బిసి రిజర్వేషన్ మాత్రం ఒక్క ఉత్తరాంధ్ర కు ఎందుకు పరిమితం చేశారని ప్రశ్నించారు. కేంద్ర ఓబీసీ రిజర్వేషన్ లేకపోవడంతో రాష్ట్రంలో 20 జిల్లాల్లో తూర్పు కాపులు కేంద్ర విద్య, ఉద్యోగాలకు దూరం అవుతున్నారన్నారు. 31 ఎంపీలు ఉన్న జగన్ తూర్పు కాపుల సమస్య ఎందుకు పరిష్కరించడం లేదని విమర్శించారు. 31 ఎంపీలు జగన్ కు ఇస్తే కేసులు, బెయిల్, హత్యల నుండి బయట పడటానికి ఉపయోగించుకుంటున్నారు గాని, ప్రజా సమస్యలను పరిస్కారం చేయడానికి ఉపయోగించుకోవడం లేదని ఆరోపించారు.

# ప్రజల నాడి టిడిపి వైపే : ముద్దరబోయిన



స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రెండు స్థానాలను కైవసం చేసుకోవడం చూస్తే ప్రజల నాడి టిడిపి వైపే ఉందని అర్థమవు తుందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలు సాధించడంపై నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి బాణ సంచాను కాలుస్తూ టిడిపి శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ప్రతినిధులు మాత్రమే ఉండడంతో వైసిపి ఆయా ఎమ్మెల్సీ స్థానాలు గెలుచుకుందని కానీ ప్రజాక్షేత్రంలో ఎన్నిక జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపొందడం వాస్తవంగా రాష్ట్ర ప్రజల నాడిని తెలుపుతుందన్నారు.

ఈ సందర్భంగా తిరుపతి నియోజక వర్గానికి ఎమ్మెల్సీ అబ్జర్వర్ గా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు హాజరై ఓటర్లను ప్రభావితం చేస్తూ ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్ళినప్పుడు పట్టబద్రులే కాకుండా ప్రతి ఒక్కరిలో మార్పు స్పష్టంగా కనపడిందని ప్రతి ఒక్కరూ వచ్చే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి కచ్చితంగా తీసుకొస్తారని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను చూసి వైసిపి నాయకుల్లో వణుకు మొదలైందని ఇక జగన్ పని అయిపోయినట్లేనని అన్నారు.



ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్ర రావు జన్మదినం సందర్భంగా కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడు, ఇతర ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.

# వైసిపికి చెంపపెట్టు : బండారు సత్యానందరావు



రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థుల విజయ శంఖారావం వైసీపీకి చెంపపెట్టని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పట్టబుద్రుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవి రావు విజయం వైపు అడుగులు వేయడం ప్రజలు మార్పు కోరుకోవడం స్పష్టమవుతుందని ఆయన అన్నారు.మూడు రాజధానులు పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డికి పట్టభద్రులు తగు రీతిలో బుద్ధి చెప్పారని,ప్రజలు కూడా అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆముదాలవలస, నరసన్నపేట నియోజకవర్గాల పరిశీలకుడిగా పార్టీ తరవున నన్ను నియమించారని, ఉత్తరాంధ్రలో పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రచారం ఫలితాన్ని ఇచ్చిందని సత్యానంద రావు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యావంతులైన పట్టబద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత ఈ సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం పతనానికి ఈ ఫలితాలే నాంది కాబోతున్నాయని జోష్యం చెప్పారు.ప్రజలకు అవకాశం రాగానే జగన్ సర్కార్‌ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా వున్నారని సత్యానందరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు అలాగే ఈ విజయంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.అందరి కృషి ఈ విజయానికి నాంది అని రానున్న రోజుల్లో మరింత కృషి చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకుందాం అని సత్యానందరావు పిలుపునిచ్చారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం



ప్రజలు తిరగబడితే ఫలితం ఎలా ఉంటుందో జగన్మోహన్ రెడ్డికి ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగినా ప్రజలు తమ పక్షానే నిలిచారు.
- అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు

https://www.telugudesam.org/

# నేతి వెంకన్న స్వామిని దర్శించుకున్న కన్నా



సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం దేవరంపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నేతి వెంకన్న స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, జిల్లా నాయకులు , మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల తీర్పు జగన్‌కు చెంపపెట్టు : ప్రత్తిపాటి



ప్రజా పరిపాలన గాలికి వదిలేసి. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కూడా. అత్యవసరంగా తన స్వార్థ ప్రయోజనాల కోసం తాను చేసిన తప్పులుని కప్పిపుచ్చుకోవటం కోసం ఢిల్లీ లో మోడీ దగ్గరికి వెళు న్నాడు. ఎందుకు వెళుతున్నాడు దేనికోసం వెళ్తున్నాడో ప్రజలకి బాగా తెలుసునని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మూడు రాజధానులు అని ప్రజల్ని మోసం చేస్తూ విశాఖ రాజధాని అని. పరిపాలన కొనసాగిస్తాను అని చెప్పాడు జగన్ అక్కడ ప్రజలు పట్టభద్రుల ఎన్నికలలో రెండు చెంపలు చెల్లు చెల్లుమనే విధంగా తీర్పునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పై ఉన్న వ్యతిరేకతని తెలియపరిచారని అన్నారు. జగన్ ఎంతో అరాచకంగా డబ్బు రౌడీయిజం అధికారులను అడ్డం పెట్టుకొని చలామణి చేసిన పట్టభద్రుల ఎన్నికలు వన్ సైడ్ గా తెలుగుదేశం గెలుస్తుంది జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఒక చెంపదెబ్బలా ఈ ప్రజా తీర్పు అని అన్నారు. ప్రజలకు ఈ జగన్‌పై నమ్మకం లేదు. జగన్ ప్రజలను నిలువుగా మోసం చేసిన సంగతి గ్రహించారు. చంద్రబాబు నాయుడు పై ఎంతో నమ్మకంతో ప్రజలు ఉన్నారు. రేపు ఏ క్షణానైనా. ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది 175 స్థానాల్లో 170 స్థానాలు తెలుగుదేశం గెలిచినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని అన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చేది ఎప్పుడు ?




వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరువూరు పర్యటనలో ఎన్నికల సంధర్భంగా ఇచ్చిన హామీలలో ఒకటి కూడా అమలు చేయకుండా ముఖ్యమంత్రి హోదాలో ఇప్పుడు తిరువూరు పర్యటనకు ఏవిధంగా వస్తున్నారని టీడిపి నాయకులు విమర్శించారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు ఏవిధంగా ఉన్నాయో తెలుసుకున్న పరిస్థితులు లేవు. కళాశాలలో పర్యటన చేసిన సంధర్భం లేదు ఇప్పుడు జగనన్న విద్యా దీవెనకు సీఎం జగన్ ని తిరువూరుకు తీసుకువచ్చి బటన్ నొక్కిస్తాన్నావు.. స్థానికేతుడైన నువ్వు ఈ నియోజకవర్గంలో ఎన్ని కళాశాలలున్నాయి ఎంతమంది విద్యార్థులు ఉన్నారో తెలియదు నీకు అని ఆరోపించారు.ఎప్పుడైనా కళాశాలకు వెళ్లి విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడావా వారి సమస్యలు తెలుసుకున్నావా. గత ఎన్నికల ప్రచారంలో పార్టీ అధ్యక్షుడిని హెూదాలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరువూరు పర్యటనలో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయి అని బహిరంగంగా మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీ లెటర్ ప్యాడ్ మీద ముద్రించిన 13 హామీలు ఇచ్చారు..



సత్తెనపల్లి నియోజకవర్గం బూరుగుబండ గ్రామంలో మాజీ మంత్రి, తెలుగుదేశం నాయకులు కన్నా లక్ష్మీనారాయణ

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## గద్దె రామమోహన్ కార్యాలయం వద్ద సంబరాలు

అశోక్ నగర్‌లోని శాసనసభ్యుని కార్యాలయం వద్ద ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాసనసభ్యులు గద్దె రామ మోహన్ ఇన్చార్జిగా వ్యవహరించిన ఏరియా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు అత్యధిక ఓట్ల మెజార్టీతో ఉన్నందున విజయోత్సవ సంబరాలలో పాల్గొన్న కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ. కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, ఫిరోజ్, విశ్రం డానియల్, శయన సత్యనారాయణ, గద్దె ప్రసాద్, పేరేపి ఈశ్వర్ తదితరులు.



## జగన్ పాలనలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, 49వ డివిజన్, అమరావతి రోడ్, కొండయ్య కాలనీ, సంగం డైయిరీ పార్లర్ వద్ద నుండి జగన్ పాలనలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని టీడీపీ ఇంచార్జి నిర్వ హించారు. గుంటూరు తూర్పు ఇంచార్జి కోవెల మూడి రవీంద్ర ప్రతి నివాసానికి వెళ్లి పోస్టర్లు పంపిణీ చేసి ప్రభుత్వంపై యుద్ధం చెయ్యాలని సూచించారు. పట్టభద్రులు వారి ఓట్లు కూడా వేసే అవకాశం కూడా ఇవ్వలేదని 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువు కున్న వాళ్ళకు ఓటు హక్కును కల్పించిన ఈ భారత దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కార్య కర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఘనంగా నివాళులు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు స్వర్గీయ బచ్చుల అర్జునుడు సంస్మరణ కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



అగమ్య గోచరంగా మారిన రాష్ట్ర భవిష్యత్తును కాపాడటం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమనే నిర్ణయానికి ప్రజలు వచ్చారనే విషయం ఈ ఫలితాలతో స్పష్టమవుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిదే విజయం.

- కోండ్రు మురళి, మాజీ మంత్రి

# కంచర్ల శ్రీకాంత్ గెలుపుపై సంబరాలు





తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ గెలుపు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఒక పండుగ రోజులాంటిదని టిడిపి నాయకులు అన్నారు. నేడు నెల్లూరు జిల్లా, నెల్లూరు సిటీ, నియోజకవర్గం నెల్లూరు మురళీ కృష్ణ ఆధ్వర్యంలో 18వ, హరినాదపురం దగ్గర టపాసులు కాల్చి , కేక్ కటింగ్ చేసిన స్థానిక డివిజన్ నాయకులు నెల్లూరు మురలీకృష్ణ ,ఉయ్యాల రవీంద్ర ,నెల్లూరు మనోహర్ ,నాసిన శ్రీనివాసులు, 19వ,డివిజన్ అండర్ బ్రిడ్జి దగ్గర స్థానిక నాయకులు నెల్లూరు శ్రీనివాసులు నాయుడు ,రాము ,పెంచలయ్య కరుణాకర్ ,పలువురు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

### పొదలకూరులో ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సవ ర్యాలీలో టీడీపీ నాయకులు



ప్రజల్లో పూర్తిస్థాయి తిరుగుబాటు మొదలైందని, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఇందుకు నిదర్శనమని టీడీపీ మండలాధ్యక్షుడు తల చీరు.మస్తాన్ బాబు అన్నారు. పట్టణం లో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ గెలుపు సందర్భంగా విజయోత్సవ ర్యాలీని నిర్వహించి, సంబరాలు చేశారు. సంగం రోడ్డు కూడలి వద్ద టపాసులు, బాణాసంచా కాల్చుతూ పంచాయతీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకొని తమ సంతోషాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మస్తాన్ బాబు మాట్లాడుతూ ప్రజలు తిరగబడితే ఫలితం ఎలా ఉంటుందో జగన్మోహన్ రెడ్డికి ప్రత్యక్షంగా కనిపించిందన్నారు. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగినా ప్రజలు తమ పక్షానే నిలిచారని తెలిపారు.రేపు జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఈ పట్టభద్రుల ఎన్నికలు సెమీ ఫైనల్‌గా భావిస్తున్నామ న్నారు.అలాగే ఈ నాలుగేళ్ల చీకటి పాలనను ప్రజలు గుర్తు చేసుకున్నారన్నారు. ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే కాపాడగలరని గుర్తించారని, అందుకే ఈ వన్ సైడ్ ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్న తీరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనపడిందన్నారు. ధరల పెరుగుదలతో ప్రజలంతా అప్పులపాలవు తున్నారని విమర్శించారు. వైసిపి కంచు కోటగా ఉన్న ప్రాంతాల్లో కూడా టిడిపి ఎమ్మెల్సీలకు అత్యధిక మెజారిటీ లభిం చిందన్నారు పట్టభద్రులు తమ విలువైన తెలివైన ఓటును టీడీపీ అభ్యర్థులకు వేసి గెలిపించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## నెల్లూరులో టీడీపీ నేతల సంబరాలు



నెల్లూరు నగర నియోజకవర్గంలో నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపుతో నగర టిడిపి నాయకులు ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ డబ్బు, అధికార మదాన్ని తలదన్ని తెచ్చుకున్న విజయం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఫ్యాన్ పాతాళానికి తెక్కేసారని, ప్రజలు , పట్టబద్రులు, మహిళలు జగన్ పని అయిపోయిందని , ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. పూర్తి వ్యతిరేకత ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కనబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు ఖాదర్ భాషా, డాక్టర్ గణేష్ కుమార్ , కల్వకుంట భాస్కర్ , మౌలానా అజీజ్ , వి . చంద్ర , రమేష్ , సిద్ధకళ , కరమల ప్రభు , శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి విజయానికి తొలిమెట్టు ఎమ్మెల్సీ ఫలితాలు : సోమిరెడ్డి



వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి తొలిమెట్టుగా ఎమ్మెల్సీ ఫలితాలు ఉంటాయని, పట్టభద్రుల స్థానాలన్నీ మేమే గెలవబోతున్నాం అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని కాపాడటం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని, ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాధిస్తోందని ఆయన అన్నారు. తూర్పు రాయలసీమలో కంచర్ల శ్రీకాంత్ భారీ మెజార్టీతో గెలుపొందడం దాదాపు ఖాయమైపోయిందని, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో టిడిపి శ్రేణులు పడిన కష్టానికి తగిన ఫలితం లభిస్తోందని ఆయన అన్నారు.చివరకు సీఎం జగన్ రెడ్డి సొంత జిల్లా కడప ఉన్న పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో పోటీ నువ్వా నేనా అన్నట్టుగా సాగుతోందని ఆయన అన్నారు. అక్కడ కూడా విజయం చివరికి టీడీపీదే. రాష్ట్రంలోని 108 నియోజకవర్గాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో చేజర్లలో టిడిపి శ్రేణుల సంబరాలు



చేజర్ల మండలంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి గెలుపు ఖాయమవడంతో చేజర్ల బస్టాండ్ సెంటర్లోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి,బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటున్న టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, మండల సీనియర్ నాయకులు వేలూరు కేశవ చౌదరి,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు చీర్ల వెంకటేశ్వర్లు, మండల నాయకులు అచ్చాల నారాయణ రెడ్డి, నాగులావెలటూరు సర్పంచ్ షేక్ మస్తాన్,తెల్లపాటి వెంకటకృష్ణ, షేక్ మస్తాన్, రామానాయుడు,కొమ్మి శంకరయ్య, రావి చెన్నారెడ్డి, రమేష్, తిరుపతి నాయుడు,నలుబోతు శివ,సుధీర్, సురేష్, వెంకటరమణరెడ్డి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రతి నియోజకవర్గంలోను ఆ నియోజకవర్గం ఇన్చార్జి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌పై దృష్టి పెట్టాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విజయంతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా పార్టీలోని ప్రతిఒక్కరూ కృషి చేయాలి. - కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి

# లోకేష్ పాదయాత్ర ఫలితమే ఎమ్మెల్సీల విజయం !

**ఏపిలో చంద్రబాబు గాలి వీస్తోంది !**
**జగన్ కు రాజకీయ సన్యాసం తప్పదు**
**- డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి జోస్యం**



టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిఫలించిందని టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు గాలి వీస్తున్నదానికి ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. లోకేష్ పాదయాత్ర విఫలం అయ్యిందని చెప్పిన చిత్తూరు జిల్లా మంత్రులు ఇప్పుడు తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. లోకేష్ తో సవాలు చేసిన నాయకులు తోక ఇప్పుడు ముడిచారని ఎద్దేవా చేశారు. చంద్రబాబును ముసలోడు అన్న జగన్ ఇప్పటికైనా ఆయనలోని చైతన్యం, పోరాట పటిమను గుర్తించాలని హితవు పలికారు. రాష్ట్రంలో విద్యావంతులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు జగన్ కిరాతక పాలనకు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. కుటిల రాజకీయాలు చేసినా కులాలను రెచ్చగొట్టినా పతనం తప్పదని జగన్ తెలుసుకుంటే మంచిదని చెప్పారు. పనికిరాని సలహాదారులను పక్కన పెట్టుకుని దోపిడీ పాలన సాగిస్తున్న జగన్ కు ఈ ఎన్నికల ఫలితాలు కనువిప్పు కావాలని సూచించారు. టీడిపి అభ్యర్థులు ఒక్క రూపాయి ఖర్చు పెట్టక పోయినా మేధావులు ప్రజాస్వామ్యాన్ని బ్రతికించారని చెప్పారు. మూడు పట్టభద్రుల నియోజక వర్గాల పరిధిలోని 108 అసెంబ్లీ నియోజక వర్గాలలో ప్రజల్లో తిరుగుబాటు మొదలయ్యిందని చెప్పారు. 2024లో జరిగే ఎన్నికల్లో టీడిపి అధికారంలోకి రావడం తథ్యమని జోస్యం చెప్పారు. ఎన్నికల అనంతరం జగన్ కు రాజకీయ సన్యాసం తప్పదని చెప్పారు.

# బీసీలను మోసం చేస్తున్న జగన్ బడ్జెట్



జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంకెల గారడీతో బీసీలను మోసం చేసే బడ్జెట్ గా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి సి.ఎస్ సి.ఎస్ టి. మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం బడ్జెట్లో ప్రతిపాదించిన సొమ్మును నవరత్నాలు, ఇతర పథకాలకు దారి మళ్లించి బీసీలను మోసం చేస్తున్నాడు అన్నారు.ఈ బడ్జెట్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఏ ఒక్క రూపాయి కూడా ఉపయోగపడే విధంగా లేదన్నారు. గ్రామీణ అభివృద్ధి, ఆర్ అండ్ బి శాఖలో కేటాయించిన సొమ్మును కూడా రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చెందనీయకుండా, దొడ్డిదారిన ఇతర పథకాలకు వాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు జగన్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వలన, కాలేజీ యాజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు.ప్రతీ నెలా ఒకటివ తారీఖున ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడానికి అప్పుల కోసం వెంపర్లాడే జగన్ రెడ్డి ప్రభుత్వం, లక్షల కోట్లు బడ్జెట్లో అంకెలు చూపించడం విడ్డూరంగా ఉందన్నారు.జగన్ రెడ్డి నాలుగు సంవత్సరాల పాలనలో బీసీలకు హక్కుగా రావలసిన పథకాలు ఒక్కటి కూడా అమలు కాలేదు అన్నారు. గత చంద్రబాబు గారి హయాంలో విదేశీ విద్యా పెళ్లికానుక .ఫీజు రియంబర్స్మెంట్, చంద్రన్న బీమా, కార్పొరేషన్ ద్వారా ఉపాధి పొందే సబ్సిడీతో కూడిన ఋణ సదుపాయం ఇటువంటి పథకాలను జగన్ రెడ్డి అటకెక్కించాడని, కార్పొరేషన్ ద్వారా వచ్చే సొమ్మును దొడ్డిదారిన ఇతర పథకాలు తరలిస్తూ బీసీలను మోసం చేశాడు అన్నారు. చంద్రబాబు గారి హయాంలో బీసీలకు కేటాయించిన బడ్జెట్ ని బీసీలకే ఖర్చు పెట్టి బీసీలను ఆర్థికంగా ఎతగడానికి దోహద పడిందన్నారు. బీసీలు స్వయం ఉపాధికి ఎన్నో పథకాలు పెట్టి బీసీలు సొంత కాళ్లపై నిలబడే విధంగా ప్రోత్సహించారు అన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముకని అన్నారు. చంద్రబాబు గారికి బీసీలు అంటే ప్రత్యేక ప్రేమ ఉంది కాబట్టి బీసీలను ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీలు ఆర్థికంగా చితికిపోయారు అన్నారు.

# అరాచక పాలనను ఓటుతో అంతమొందిస్తున్న ఓటరు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం వెలువడుతున్న ఎన్నికల ఫలితాల సరళిని గమనిస్తుంటే ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటున్నట్లు కనిపిస్తోంది అని టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో అన్నారు. ఓటరు తమ ఓటుతో అహంకారంతో కళ్ళు మూసుకుపోయిన అధికార వైసిపి పార్టీ నాయకులకు బుద్ధి చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైసిపి అరాచక పాలనలో విసిగి వేసారి పోయారని త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని నిజమైన సంక్షేమ మరియు అభివృద్ధి పాలనను పొందుతారని, ఎందుకంటే తెలుగుదేశం పార్టీది అభివృద్ధి మరియు సంక్షేమం అనే రెండు కళ్ళతో పనిచేసేటువంటి పార్టీ అని ఆయన అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## కౌంటింగ్ ప్రక్రియ పరిశీలన

రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ చురుకుగా సాగుతోంది.. తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు మూడో రౌండ్ ముగిసింది.. కౌంటింగ్ ప్రక్రియను టీడిపి అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డితో పాటు సత్యసాయి జిల్లా టీడిపి అధ్యక్షుడు బి.కె పార్థసారథి, సింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు తోపాటు, ఐ టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోంపల్లి శ్రీకాంత్, అడ్వకేట్ లేపాక్షి నాయుడు, తదితరులు దగ్గరుండి కౌంటింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి రాత్రంతా పర్యవేక్షించారు.



అనంతపురం జేఎన్టీయూ కౌంటింగ్ కేంద్రంలోకి చొరబడ్డ నవోదయ కాలనీ, నాయక్ నగర్ కాలనీ యువకులు. ఎలాంటి గుర్తింపు కార్డులు , కౌంటింగ్ కార్డులు లేకుండానే కౌంటింగ్ హాల్లోకి ప్రవేశం. టీడిపి కౌంటింగ్ ఏజెంట్ల పై పోలీసుల సమక్షంలోనే దాడి. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టి టీడిపి కౌంటింగ్ ఏజెంట్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా అనంతపురంలో కౌంటింగ్ కేంద్రం దగ్గర కౌంటింగ్ సరళిని పరిశీలిస్తున్నా ... మాజీ మంత్రివర్యులు కాలువ శ్రీనివాసులు గారు, డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి గారు మరియు కడప, అనంతపురం, కర్నూలు జిల్లా నాయకులు.



రాష్ట్రంలోని ప్రజాభిప్రాయాన్ని ప్రతిభింబించిన పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలని అన్ని ప్రాంతాల ప్రజలు కోరుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పట్టబద్రులు ఇచ్చిన తీర్పు ఇదన్న చేజర్ల వెంకటేశ్వరరెడ్డి .

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



అయినసూ పోయి రావలె హస్తినకు అని జగన్ రెడ్డి మరోసారి ఢిల్లీ ఎందుకెళ్తున్నట్టు? ఒక కన్నుని పొడిచిన మరో కన్నుని కాపాడటానికి, సీబీఐ అధికారి బదిలీ కోసం, లిక్కర్ స్కాంలో బుక్కయిన ఎంపీ కోసం.

– నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

## వెలిగొండకు కేటాయింపులు దారుణం: ఎమ్మెల్యే స్వామి



బడ్జెట్ ప్రతిపాదనలు పూర్తిగా అబద్ధాలు, అసత్యాలతో కూడుకొని ఉందని కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చడం తప్ప తెచ్చిన అప్పులను ఉత్పాదక రంగాల వైపు పెట్టడం లేదన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేటాయింపులకు, నిధులు విడుదల, వినియోగానికి ఏమాత్రం సంబంధం ఉండటం లేదన్నారు. వెలిగొండకు కేటాయింపులు దారుణంగా ఉన్నాయని తెలిపారు.

## అంకెల గారడి బడ్జెట్: ఎమ్మెల్యే రవికుమార్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీగా మారిందని అద్దంకి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి చూపి ఖర్చు మాత్రం తక్కువ చూపుతున్నారని రవికుమార్ ఆరోపించారు. భూతద్దంలో వెతికి చూసిన ఖర్చు కనబడటం లేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. జిల్లాకు సంబంధించి ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఆత్మకూరులో టిడిపి కార్యకర్తలు సంబరాలు



ఆత్మకూర్ లో టిడిపికి నినాదాలతో కార్యకర్తలు హెూరెత్తించారు. తూర్పు రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ముందంజలో ఉండడంతో ఆత్మకూరులో టిడిపి పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా బాణసంచా పేలుస్తూ, నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు ఖాయం అయిందని ఆయన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈ ఫలితాలు వైసీపీకి చెంపదెబ్బ లాంటివి

వైసీపీ పతనం మొదలైందని విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి విజయం వైపు దూసుకుపోతుండడంపై ఆయన ఈ వాఖ్యలు చేశారు. శుక్రవారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వానికి చెంపదెబ్బలాంటివని వ్యాఖ్యానించారు. తాము ఎప్పటి నుంచో చెబుతున్నట్టు, వైసీపీ వైఫల్యాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయన్నారు. సరైన సమయంలో సరైన విజయం తమ పార్టీ అభ్యర్థులు సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తి రానున్న అసెంబ్లీ



ఎన్నికల్లో కొనసాగిస్తామని, వైసీపీని వచ్చే ఎన్నికల్లో ఓడించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అఖండ విజయం చేకూర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రులకు గంటా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## మా పోరాటం సమస్యలపైనే: టీడీపీ

ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని టీడీపీ నాయకులు అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ చింతలమడ ప్రమాద బాధితుల పక్షాన పోరాటం చేసినా, రైతు సమస్యలపై పోరాటం చేసినా ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నేతృత్వంలో పార్టీ నాయకులు ముందుండి పోరాటం చేస్తామన్నారు. టీడీపీ నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, ఘంటశాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.532 కోట్లు కేటాయించడం సిగ్గుచేటు



లోటు బడ్జెట్‌ను మిగులు బడ్జెట్‌గా మ్యాజిక్ చేయడం వైసిపికి పరిపాటిగా మారిందని గోపాలపురం నియోజకవర్గ టీడిపి ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సొంత ప్రచారం కోసం 'గడప గడపకు మన ప్రభుత్వం' అనే పేరుతో ఈ ఏడాది బడ్జెట్లో రూ.532 కోట్లు కేటాయించడం సిగ్గుచేటన్నారు. ప్రజాధనాన్ని సొంత ప్రచారానికి ఉపయోగించుకోవడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో ప్రజలను నిలువునా ముంచరాని ఆయన మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి తథ్యమని ఆయన అన్నారు.

# జగన్ సర్కార్ ఇంటికే: బండారు



రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడిపి అభ్యర్థుల విజయ శంఖారావం వైసీపీకి చెంపపెట్టని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పట్టబుద్రుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవి రావు విజయం వైపు అడుగులు వేయడం ప్రజలు మార్పు కోరుకోవడం స్పష్టమవుతుందని ఆయన అన్నారు. మూడు రాజధానులు పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డికి పట్టభద్రులు తగు రీతిలో బుద్ధి చెప్పారని, ప్రజలు కూడా అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆముదాలవలస, నరసన్నపేట నియోజకవర్గాల పరిశీలకుడిగా పార్టీ తరపున నన్ను నియమించారని, ఉత్తరాంధ్రలో పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రచారం ఫలితాన్ని ఇచ్చిందని సత్యానందరావు సంతోషం వ్యక్తం చేశారు. విద్యావంతులైన పట్టబద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత ఈ సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం పతనానికి ఈ ఫలితాలే నాంది కాబోతున్నాయని జోస్యం చెప్పారు. ప్రజలకు అవకాశం రాగానే జగన్ సర్కార్‌ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా వున్నారని సత్యానందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు అలాగే ఈ విజయంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి కృషి ఈ విజయానికి నాంది అని రానున్న రోజుల్లో మరింత కృషి చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చి, ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## యువగళం పాదయాత్ర పోస్టర్లు విడుదల

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా సమస్యల పై పోరాడటానికి లోకేష్ యువగళం పాదయాత్ర శ్రీ సత్యసాయి జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నూతన పాదయాత్ర పోస్టర్లు శుక్రవారం విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి యువగళం పోస్టర్స్ రిలీజ్ చేస్తున్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ. తెలుగుదేశం పార్టీ యంత్రాంగం మొత్తం మన శ్రీ సత్యసాయి యువ గళం యాత్ర విజయవంతం అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు, జిల్లా రైతు అధికార ప్రతినిధి అమ్మినేని కేశవ నాయుడు, పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గందంనేని వెంకట్రాముడు, జి చంద్రశేఖర్ (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## పెత్తందారి పాలనలో అందరికీ కష్టాలే

జగన్ అబద్ధాల పుట్ట. ఇది జగమెరిగిన సత్యం. తాను ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను 98.5 శాతం నెరవేర్చానని జగన్ ఘనంగా చెప్పుకుంటూ ఉంటారు. మిగతా 1.5 శాతం ఏమిటో స్పష్టంగా సెలవిస్తే ప్రజలకు వాస్తవం ఏమిటో అర్థమవుతోంది. సిపిఎస్ రద్దు చేయడం. ఏటా జాబ్ క్యాలెండర్. అమరావతి, పోలవరం నిర్మాణం, దశల వారీ మద్య నిషేధం వంటి వాటికి జగన్ ఏమి సమాధానం చెబుతారు. శంకుస్థాపన చేసిన వాటికే మళ్లీ మళ్లీ చేస్తూ, ఒకసారి ప్రారంభించిన పథకాలను మరలా మరలా ప్రారంభిస్తూ ఆత్మానందం పొందుతున్నారు. ఇందులో నిజాలు ఏమిటో ప్రజలకు తెలియవని సీఎం జగన్ పొర పడుతున్నట్టు కనిపిస్తుంది. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నీ ప్రజలు నిశితంగా గమనిస్తూనే ఉన్నారు. అవకాశం వచ్చినప్పుడు తమ నిర్ణయం, తడాఖా తప్పకుండా చూపిస్తారనడంలో సందేహం లేదు. రాష్ట్ర ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా విడగొట్టారు. అందుకు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేయాలో చేశారు. నియంతలాగా రాష్ట్రాన్ని పాలించడమే కాదు, పార్టీలోని సహచర మంత్రుల విషయంలో జగన్ ఇదే ధోరణి. దేశంలో ఎక్కడా. ఏ ప్రభుత్వం ఇటువంటి వికృత రూపాన్ని ప్రదర్శించడం లేదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ముసుగులో రాచరికం రాజ్యమేలుతున్నది. ప్రభుత్వంలో పెత్తనం చెలాయించేది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. అందులో సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రముఖ పాత్ర అన్నది సుస్పష్టం. బీసీ ఎస్సీ, ఎస్టీ మంత్రులు నిమిత్తమాత్రులే. వారు తమ విధులను, బాధ్యతలు స్వేచ్ఛగా నిర్వహించుకునే అవకాశం లేకుండా చేశారు. క్యాబినెట్‌తో సంబంధం లేకుండా తన సామాజికవర్గం చెందిన వ్యక్తులతో కలిసి ఇష్టా రాజ్యాంగా నిర్ణయాలు తీసుకోవటం పెత్తందారి వ్యవస్థకు ప్రతిరూపమే. రాజ్యాంగబద్ధ పాలనకు సమాధి కట్టి సమస్త పాలనా విధానాన్ని సలహాదారులే శాసిస్తున్న విషయం కఠోర సత్యం. పరిపాలన చేయడం చేతగాక జనం దృష్టి మరల్చడానికి విబజించు, పాలించు జగన్ శ్రీకారం చుట్టారు. మొన్నటివరకు మూడు రాజధానుల నాటకం నడిపి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడానికి చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. వైసిపి పాలనలోనే సామాజిక న్యాయం సాధ్యమంటూ జగన్ ప్రగల్భాలు పలుకుతుంటారు. ఆయన పదవులు కట్టబెట్టిన వారిలో ఆయన సామాజిక వర్గాన్ని చెందిన వారూ వెయ్యి మందికి పైగా ఉండడం అబద్ధమైన విషయం కాదు.. వైసిపి అరాచక పాలనలో ఏ వర్గం వారు కూడా సంతోషంగా లేరన్నది వాస్తవం. జగన్ సెగ అందర్నీ తాకింది. ప్రశ్నించే గొంతులను అణిచివేయడానికి దారుణమైన పద్ధతులను జగన్ అనుసరిస్తున్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని నానా రకాలుగా సాధిస్తున్నారు. పౌర, మానవ హక్కులను హరించి వేస్తున్నారు. కానీ ఈ అరాచకాల పర్వం ఎల్లకాలం సాగదు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తూనే ఉన్నారు. అసంతృప్తితో అసహనంతో రగిలిపోతున్న గొంతుకలు మళ్లీ గళం విప్పుతున్నాయి. అవి ఒక్కొక్కటిగా మొదలై నిప్పులా మారుతాయి. ఆ సెగ జగన్‌ను తప్పకుండా తాకుతోంది. రాష్ట్రంలో దమన కాండ సాగిస్తున్న పాలనకు చరమగీతం తప్పకుండా పాడుతోంది. జగన్, ఆయన తాబేదార్లకు కూడా ఈ విషయాలు బాగా తెలుసు.

# ఢిల్లీ పర్యటన ఆంతర్యం ఏమిటి జగన్: వర్ల రామయ్య



వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రధాన ముద్దాయిగా సీబీఐ వేటాడుతున్న ఎంపీ అవిశాన్ రెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ ఢిల్లీలో ఒకేఇంట్లో ఉన్నారని, జగన్ నేడు ప్రధానమంత్రి వద్దకు ఎందుకు వెళ్లారో, ఆయనతో అత్యవసరభేటీ కావాల్సిన అవసరం జగన్ కు ఏమొచ్చిందో చెప్పాలని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశమంతా జస్టిస్ ఫర్ వివేకా అంటుంటే. జగన్ మాత్రం సేవ్ మై బ్రదర్ అంటున్నారు. "రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, బడ్జెట్‌పై సభలో వాడివేడిచర్చ నడు స్తోందని, రాష్ట్రప్రజలంతా బడ్జెట్ ను ఆసక్తిగా గమనిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి హుటా హుటిన ఢిల్లీ ఎందుకు వెళ్లారు? అంతటి అత్యవసరం ఏమొచ్చింది? మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరుగుతోంది. అధికారపార్టీ, ముఖ్యమంత్రి ఘోర మైన ఓటమి చవిచూడబోతున్నారు. ఆఎన్నికద్వారా ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత తీవ్రస్థాయిలో కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో వివేకాహత్యకేసులో ప్రధాననిందితుడైన అవినాశ్ రెడ్డితో జగన్ ఢిల్లీ వీధుల్లో చెట్టాపట్టలేసుకొని తిరగడం దేనికిసంకేతం? ముఖ్యమంత్రి అంతటితో ఆగితే పరవాలేదు.. అలాకాకుండా నేరుగా ప్రధానమంత్రివద్దకు అవినాశ్ రెడ్డిని తీసుకెళ్లి..వీడు నా తమ్ముడు.. వీడే వివేకానందరెడ్డిని చంపాడు అని పరిచయంచేస్తాడేమో అని అనుకున్నాం. సీబీఐ ఉక్కుసంకెళ్ల నుంచి అవినాశ్ రెడ్డిని రక్షించడానికే జగన్ హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. చట్టంచేతులో నుంచి మీతమ్ముడు రక్షింపబడడు అనే చిన్న లాజిక్‌ను ముఖ్యమంత్రి ఎందుకు మిస్సవుతున్నారు ఆయనే సమాధానం చెప్పాలి. దేశమంతా 'జస్టిస్ ఫర్ వివేకా' అని నినదిస్తుంటే, ముఖ్యమంత్రి మాత్రం 'సేవ్ మై బ్రదర్' అంటున్నారు.

**అవినాశ్ రెడ్డిని కాపాడుకోవడానికే ముఖ్యమంత్రి ప్రజలసొమ్ముతో ప్రత్యేకవిమానంలో ఢిల్లీ వెళ్లారని తాము అంటాము.. కాదనిచెప్పగల ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా?**

సీబీఐ అరెస్ట్ చేయకుండా చూడాలని, కోర్టుని ఆశ్రయించిన అవినాశ్ రెడ్డి, నేడు ఢిల్లీలో ఎందుకున్నాడు? తీర్పువచ్చేవరకు ఆగకుండా, ముఖ్యమంత్రికంటే ముందే ఢిల్లీవెళ్లి, ఆయన రాకకోసం అవినాశ్ ఎందుకు ఎదురు చూశారు? సీబీఐ దర్యాప్తులో తాముజోక్యం చేసుకోమని సీబీఐ కోర్టు చెబుతుందని తెలిసి, అవినాశ్ రెడ్డి అరెస్ట్ కు ఆదేశిస్తుందని భావించే జగన్ ముందే ఢిల్లీవెళ్లారని స్పష్టమవుతోంది. అవినాశ్ రెడ్డిని అరెస్ట్ కాకుండా కాపాడటంకోసమే ముఖ్యమంత్రి ప్రజలసొమ్ముతో ప్రత్యేకవిమానంలో ఢిల్లీ వెళ్లారని తాము అంటాము..కాదనే ధైర్యం ముఖ్యమంత్రి కి ఉందా? ఈకేసులో ముఖ్యమంత్రి ఎన్నిసార్లు ఢిల్లీవెళ్లినా, ఎందరికి సాగిలబడినా అవినాశ్ రెడ్డిని కాపాడలేడు. వివేకా హత్యకేసులో సీబీఐ అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయాల్సిందే.. విచారించాల్సిందే. భారతదేశ న్యాయవ్యవస్థ ఇంకా చెక్కుచెదరలేదు అని చెప్పడానికి నిజంగా గర్వపడుతున్నాం. జగన్ ఢిల్లీపర్యటన 5కోట్లమంది ప్రజలకోసం కాదు.. తనతమ్ముడుని సీబీఐ అరెస్ట్ చేయకుండా చూడటానికేనని సుస్పష్టమైంది. అవినాశ్ రెడ్డిని రక్షించడానికే జగన్ ను ప్రజలు ముఖ్యమంత్రిని చేశారా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కుంటుపడింది. ఒకఎన్నిక కూడా పారదర్శకంగా జరగడంలేదు. పేదవాడిసంక్షేమం అటకెక్కింది. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం రాజ్యమేలుతోంది.

**ఇన్ని జరుగుతున్నా ముఖ్యమంత్రి తనకేమీ పట్ట నట్టు తన తమ్ముడిని రక్షించుకోవడమే తన ధ్యేయమన్నట్లు ఢిల్లీ వెళ్లారు.**

పరమేశ్వరరెడ్డి భార్య వివేకాహత్య 'ఇంటి మనుషులపనే' అంటే, ముఖ్యమంత్రి ఆమె వ్యాఖ్య ల్ని ఎందుకు ఖండించలేదు? వివేకాహత్య ముమ్మాటికీ ఇంటిదొంగలపనే. 2019మార్చి15, తెల్లవారుజామున వివేకానం దరెడ్డి ఘోరంగా హత్యగావింపబడితే, తరువాతకొద్దిరోజులకి తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నపరమేశ్వరరెడ్డి అనేవ్యక్తిని అరెస్ట్ చేయడానికి పోలీసులువెళ్లారు. అప్పుడు అతనిభార్య పోలీసుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, "ఎందుకయ్యా మా ఆయన చుట్టూ తిరుగు తారు. వివేకాహత్య ఇంటిమనుషుల పనే" అన్నది. ఆమెకు తెలిసింది ముఖ్యమంత్రి కి తెలియదా? ఆమెవ్యాఖ్యల్ని ముఖ్యమంత్రి ఏనాడూ ఎందుకు ఖండిచంలేదు? అన్నీతెలిసే ముఖ్యమంత్రి గుంభనంగా ఉన్నారు. వివేకాహత్య ఎందుకు జరిగిందో, ఎలాజరిగిందో, ఎవరుచేశారో అన్నీ ముఖ్యమంత్రికి తెలుసు. ఎవరుచేయమంటారో వివేకాను హత్యచేశారో కూడా తెలుసు. అందుకే రాష్ట్రప్రజలతో పాటు, దేశమంతా 'జస్టిస్ ఫర్ వివేకా' అని నినదిస్తోంది. 'జస్టిస్ ఫర్ వివేకా' అని గొంతెత్తి అరుస్తుంటే, ముఖ్యమంత్రి అతని కుటుంబసభ్యులు కొందరుమాత్రం ఎందుకు మిన్నకుండిపో యారు? వివేకాహత్యకేసుతో తమకేం సంబంధమని ముఖ్యమంత్రి ఇంకా బుకాయించాలని చూడటం ఏమాత్రం సరైంది కాదు.

**లక్ష్యం చిత్తశుద్ధితో కూడకున్నది కానప్పుడు, ముఖ్యమంత్రి ఎన్నిఢిల్లీ పర్యటనలు చేసినా ఫలితం శూన్యం. 'జస్టిస్ ఫర్ వివేకా' నినాదానికి న్యాయంచేయాల్సింది సీబీఐనే.**

జగన్మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి ఫోన్,జగన్ సతీమణి శ్రీమతి భారతి పీఏ నవీన్ ఫోన్లు అర్ధరాత్రి వారివద్ద ఎందుకున్నాయి? నవీన్, కృష్ణమోహన్ రెడ్డి ఫోన్లద్వారా అవినాశ్ రెడ్డి జగన్ దంపతులతో మాట్లాడాకకూడా ఇంకా ముఖ్యమంత్రి బుకాయించడం దేనికి సంకే తం? గూగుట్ టేకౌట్ ద్వారా సీబీఐ, వివేకాహత్యజరిగిన రాత్రి నిందితులంతా అవినాశ్ రెడ్డి ఇంట్లోనే సమావేశమయ్యారని తేల్చింది. అదేరాత్రి అవినాశ్ రెడ్డి, నవీన్, కృష్ణమోహన్ రెడ్డిలకు ఫోన్ చేసి, జగన్ దంపతులతో మాట్లాడారు. ఇంతస్పష్టంగా కళ్లముందు కనిపిస్తున్నా ముఖ్యమంత్రి ఇప్పటికీ తనతో, తనసతీమణితో అవినాశ్ రెడ్డి ఏంమాట్లాడారో చెప్పకపోవ డాన్ని ఏమనాలి. పరమేశ్వరరెడ్డి భార్య పోలీసులతో అన్నమాటలు ముఖ్యమంత్రికి గుచ్చు కోలేదా? 'జస్టిస్ ఫర్ వివేకా' నినాదానికి న్యాయంచేయాల్సింది సీబీఐనే. సీబీఐ ఆ పని చేస్తుందని గట్టిగా నమ్ముతున్నాం. ముఖ్యమంత్రి ఎన్నిసార్లు ఢిల్లీవెళ్లినా, లక్షం చిత్తశుద్ధితో కూడుకున్నది కానప్పుడు ఎలాంటిఉపయోగం ఉండదు. సీబీఐ ఏదోఒకనాడు ముఖ్యమంత్రి ఇంటితలుపు కూడా తడుతుంది. జగన్మోహన్ రెడ్డి దంపతుల్ని విచారిస్తుంది." అని రామయ్య తేల్చిచెప్పారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ముఖ్యమంత్రి జగన్‌కి ఇదే చివరి బడ్జెట్. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ 'నామ్‌కే వాస్తే' బడ్జెటే. ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్. లక్షల కోట్ల అప్పులు తప్ప రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి లేదు.

– గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే విజయవాడ తూర్పు







## 'జె ట్యాక్స్' బోర్డులతో వినూత్న ర్యాలీ

జె -టాక్స్‌లతో ప్రజలను బజారున పడేసిన ప్రభుత్వం, ధరల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ 1అనే నినాదంతో ర్యాలీగా అసెంబ్లీకి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు.







## ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే సెమీఫైనల్: అచ్చెన్నాయుడు



వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఈ పట్టభద్రుల ఎన్నికలే సెమీఫైనల్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి దిమ్మతిరిగేలా పట్టభద్రుల తీర్పు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజల తిరగబడితే ఫలితం ఎలా ఉంటుందో జగన్మోహన్ రెడ్డికి ప్రత్యక్షంగా కనిపిస్తోందన్నారు. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగినా ప్రజలు తమ పక్షానే నిలిచారన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు అమాయకులని భావించి మూడు రాజధానులంటూ మోసాగించే యత్నం చేశారని మండిపడ్డారు. ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి ఓడిపోతే మూడు రాజధానులకు ప్రజలు వ్యతిరేకంగా అనే భావన వ్యక్తమవుతుందని వైసీపీ నేతలే ప్రచారం చేశారన్నారు. అభివృద్ధే తమ నినాదం అని ఉత్తరాంధ్ర ప్రజలు చాటి చెప్పారని అన్నారు. విశాఖలో రూ.40 వేల కోట్ల భూములను వైసీపీ కొల్లగొట్టిందని తాము చూపిన ఆధారాలు ప్రజలు నమ్మి ఓటు వేశారని తెలిపారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అసంతృప్తి లో ఉన్న చాలా మంది వైసీపీ ఎమ్మెల్యేలకు తాజా పట్టభద్రుల ఫలితాలు చూసి అంతరాత్మప్రభోదానుసారం ఓటేయబోతున్నారని చెప్పారు. రేపు జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఈ పట్టభద్రుల ఎన్నికలు సెమీఫైనల్‌గా భావిస్తున్నామన్నారు. రేపు పులివెందుల కూడా గెలవబోతున్నామని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## కసింకోటలో టిడిపి విజయోత్సవ వేడుకలు



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో ఆధిక్యంతో దూసుకుపోతున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు భారీ మెజారిటీతో గెలుపు దిశగా వుండడంతో కసింకోటలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. తాళ్ళపాలెం టీడీపీ అధ్యక్షులు ఉల్లింగల రమేష్ అధ్యర్యంలో తాళ్లపాలెం సెంటర్లో ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, మండల టీడీపీ ఉపాధ్యక్షులు కలగా సోమేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు సిదిరెడ్డి సూర్యనారాయణ మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ అంతానికి ఇది ఆరంభం మాత్రమే: అయ్యన్న



ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి చిరంజీవి విజయం దాదాపు ఖరారైందని, సీఎం జగన్‌ను ఉత్తరాంధ్రఛీ కొట్టిందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. కౌంటింగ్ సరళిని ఆయన విశ్లేషించారు. ఈమేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ రౌండ్‌లోనూ అధికార వైసీపీ అభ్యర్థి పోటీ ఇవ్వలేకపోయాడన్నారు. దీనిని బట్టీ ఉత్తరాంధ్ర వాసులు ఏం కోరుకుంటున్నారో అర్థమవుతోందన్నారు. నాలుగో రౌండ్ పూర్తయ్యే సరికి టీడీపీ అభ్యర్థి చిరంజీవి 20వేల ఆధిక్యంలో ఉన్నాడన్నారు. జగన్‌ని ఉత్తరాంధ్ర ప్రజలు విశ్వసించలేదన్నారు. రాజధాని కబుర్లు నమ్మలేదని అయ్యన్న పేర్కొన్నారు. రాజధాని పేరుతో జగన్ విశాఖలో చేసిన విధ్వంసం, అలాగే గడచిన 4 ఏళ్ళ చీకటి పాలనను ప్రజలు గుర్తు చేసుకున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే కాపాడగలరని గుర్తించారని అందుకే అందుకే ఈ వన్ సైడ్ ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ అంతానికి ఇది ఆరంభం మాత్రమేనన్నారు. సైకో పోవాలి - సైకిల్ రావాలి అని అయ్యన్న నినదించారు.

## మేడిపండు బడ్జెట్ : దేవినేని ఉమా



సంపద సృష్టికి స్వస్తి! ఆదాయం కోత.. అప్పుల మోత. కేటాయింపుల్లో కనికట్టు అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఫేస్‌బుక్ ద్వారా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. అప్పులతో పాటు రెవిన్యూ లోటును దాచడంలోనూ వైసీపీ సర్కార్ ఆరితేరిపోయారన్నారు. అప్పులు తీర్చడానికి అప్పులు. లక్షల కోట్లతో మేడిపండు బడ్జెట్.. కానీ గుంతలు పూడ్చడానికి డబ్బులు లేవని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు పోటెత్తుతున్నాయి అన్న మాటలే తప్ప ఏ పరిశ్రమలు వస్తున్నాయి? ఎంత మందికి ఉపాధి లభిస్తుంది అన్న వివరాలే లేవన్నారు. అమరావతి నిర్మాణం గురించి పట్టించుకోలేదు. సాగునీటి ప్రాజెక్టులపై శీతకన్ను, దీర్ఘకాలంలో ఉపయోగపడే కొత్త ప్రాజెక్టు ఒక్కటీ లేదన్నారు. సర్వీస్ రెగ్యులరైజేషన్ కోసం ఆశగా చూస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు మొండిచెయ్యి చూపారని మండిపడ్డారు. సీపీఎస్ రద్దు,ఉద్యోగుల బకాయిల ప్రస్తావన లేదన్నారు. పోర్టులు, రోడ్లు, విమానాశ్రయాలు, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే కార్యక్రమం నిర్విఘ్నంగా సాగిస్తామన్న సంకేతాలు. ప్రజలను భ్రమలోపెట్టి రాష్ట్రాన్ని గుల్లచేసి మరింత అప్పుల అగాధంలోకి నెట్టారని విమర్శించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

'కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాలుపంచుకుంటుండటం దురదృష్టకరం. దేశం పదే పదే తిరస్కరిస్తుండటంతో రాహుల్ గాంధీ ఇప్పుడు దేశ వ్యతిరేక టూల్‌కిట్‌లో భాగస్వామిగా మారారు'

– జేపీ నడ్డా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు



# రాహుల్ సస్పెన్షన్‌కు రంగం సిద్ధం

### ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు బీజేపీ వినతి

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లండన్‌లో చేసిన 'ప్రజాస్వామ్యం దాడికి గురైంది' వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన భారతీయ జనతా పార్టీ, దిగువ సభలో క్షమాపణలు చెప్పకుంటే లోక్‌సభ నుంచి ఆయనను సస్పెండ్ చేసే చర్యలను ప్రారంభించింది. రాహుల్ గాంధీని సస్పెండ్ చేసే అవకాశాలను అన్వేషించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ అధికార పార్టీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సంప్రదించినట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. 'రాహుల్ గాంధీకి సంబంధించిన సమస్యను బీజేపీ చాలా సీరియస్‌గా పరిగణిస్తోంది. ఇది ప్రత్యేకాధికార సమస్యకు మించినది. కాబట్టి దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరుకుంటున్నామని ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు పార్టీ సీనియర్ నాయకుడొకరు చెప్పారు. లోక్‌సభలో మాట్లాడేందుకు రాహుల



గాంధీ స్పీకర్ అనుమతి కోరడంతో బీజేపీ క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టింది. 2005లో క్యాష్ ఫర్ క్వరీ కుంభకోణాన్ని పరిశీలించేందుకు ఏర్పాటైన ప్యానెల్ తరహాలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని స్పీకర్‌ను బీజేపీ కోరింది. కాంగ్రెస్‌కు చెందిన పవన్ కుమార్ బన్సాల్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ 10 మంది లోక్‌సభ ఎంపీలపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపింది. వారి బహిష్కరణకు దారితీసింది. లోకసభలో బీజేపీకి ఉన్న మెజారిటీ ప్రత్యేక కమిటీలో కూడా పైచేయి అవుతుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయం "అధికారానికి మించినది", "అందుబాటులో ఉన్న అన్ని సాధనాలు, నియమాలు, సమావేశాలను" ఉపయోగించడానికి పార్టీ ప్రయత్నిస్తుందని చెప్పారు. రాహుల్ గాంధీపై బీజేపీ దాడిని సమర్థించిన కిరణ్ రిజిజు: 'దేశానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిపై స్వరం పెంచాలి', "దేశానికి సంబంధించిన ఏదైనా విషయం అందరికీ ఆందోళన కలిగిస్తుంది. కాంగ్రెస్‌కు లేదా దాని నాయకత్వానికి ఏమి జరుగుతుందో మేము పట్టించుకోము. కానీ ఆయన దేశాన్ని అవమానిస్తే, మేము నిశ్శబ్దంగా ఉండలేము, "అని రిజిజు జోడించారు. ఇదిలా ఉండగా, వివాదం చెలరేగిన తర్వాత తొలిసారిగా గురువారం పార్లమెంటుకు వచ్చిన గాంధీ, తాను ఎలాంటి భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని, అనుమతిస్తే పార్లమెంటులో మాట్లాడతానని చెప్పారు.

# షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం : ఆరుగురు ఆహుతి

సికింద్రాబాద్‌లోని బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయంలో గురువారం రాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదంలో మహిళలు సహా కనీసం ఆరుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు దర్యాప్తు తర్వాత తెలుస్తాయని, అయితే మంటల వల్ల దట్టంగా ఏర్పడిన పొగ పీల్చడమే మరణాలకు కారణమని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఆరుగురు వ్యక్తులు మరణించినట్లు తమకు సమాచారం ఉందని అధికారి తెలిపారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. 12 మందిని వేర్వేరు ఆసుపత్రుల్లో చేర్పించారు. వారిలో ఆరుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని, మిగిలిన వారు ఇంకా చికిత్స పొందుతున్నారని అధికారి తెలిపారు. బాధితులు తెలంగాణలోని వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందినవారు. వారు కాంప్లెక్స్‌లో కార్యాలయం ఉన్న మార్కెటింగ్ కంపెనీలో పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. సాక్షి ప్రకారం, అనేక కార్యాలయాలు ఉన్న కాంప్లెక్స్‌లో రాత్రి 7.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అంతకుముందు ఎనిమిది అంతస్తుల భవనంలోని ఒక అంతస్తు నుంచి భారీ మంటలు ఎగసిపడటంతో మంటలు ఆర్పేందుకు 10కి పైగా అగ్నిమాపక వాహనాలు అక్కడికి చేరుకున్నాయి. రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్న మరో అధికారి మాట్లాడుతూ, అర్ధరాత్రి వరకు, భవనం



నుంచి ఇంకా పొగలు వస్తున్నాయని, అది తగ్గడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు. లోపల ఇంకా ఎవరైనా చిక్కుకుపోయారేమోనని రెస్క్యూ సిబ్బంది ఆ ప్రాంతాన్ని గాలిస్తున్నారని ఆయన చెప్పారు. అగ్నిప్రమాదానికి షార్ట్‌సర్క్యూటే కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. ఈ జనవరిలో సికింద్రాబాద్‌లోని ఐదంతస్తుల వాణిజ్య భవనంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. అగ్నికి ఆహుతైన భవనాన్ని ఆ తర్వాత కూల్చివేశారు.

## వైఖరిలో మార్పు లేదు : తాలిబన్లను గుర్తించకపోడంపై భారత్

కాబూల్‌లోని తాలిబన్ల పాలనను గుర్తించకపోవడంపై తమ వైఖరిలో ఎటువంటి మార్పులేదని భారత్ స్పష్టం చేసింది. ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఐటీఈసీ) కింద ఆన్‌లైన్ కార్యక్రమానికి హాజరు కావాలని ఆఫ్ఘన్ విదేశాంగ విధాన సంస్థ అధికారులను కోరిన నివేదికల మధ్య వచ్చిన వ్యాఖ్యలలో కాబూల్‌లో తాలిబాన్ పాలనను గుర్తించకపోవడంపై తన వైఖరిలో ఎటువంటి మార్పు లేదని భారతదేశం గురువారం నొక్కి చెప్పింది. ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిప్లొమసీ, కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) హోస్ట్ చేయనున్న ఐటీఈసీ కోర్సు కోసం నమోదు చేసుకోవాలని కాబూల్‌లోని అధికారులకు తెలియజేసినట్లు భారత అధికారులు తెలిపారు. మీడియా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి, మాట్లాడుతూ, న్యూఢిల్లీ గుర్తించని ఏ సంస్థలకు భారత్ వైపు ఎలాంటి నోటు మాటలను జారీ చేయదని అన్నారు.

## తల్లిని చంపి శరీర భాగాలు 2 నెలలు దాచిపెట్టి..

తల్లిని నరికి, కుళ్లిన శరీర భాగాలతో రెండు నెలలకు పైగా జీవించిందిన మహిళను అరెస్టు చేశారు. హత్యకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపారు. తన తల్లిని హత్య చేసి, ఆమె మృతదేహాన్ని ముక్కలుగా చేసి, ప్లాస్టిక్ సంచుల్లో నింపి, లాల్‌బాగ్‌లోని తమ ఇంటిలోని వాటర్ ట్యాంక్‌లో రెండున్నర ఎలలకు పైగా దాచిపెట్టిన ఆరోపణలపై 23 ఏళ్ల మహిళను ముంబై పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వీణా సోదరుడు సురేష్ కుమార్ తప్పిపోయిన వ్యక్తి ఫిర్యాదుతో మంగళవారం రాత్రి ఆమె తల్లి వీణా జైన్ (55)ని హత్య చేసినందుకు నిందితుడు రింపుల్ జైన్‌ను అరెస్టు చేశారు. నెలవారీ ఖర్చుల కోసం డబ్బు ఇవ్వడానికి తల్లి-కూతురు ఒంటరిగా నివసించే లాల్‌బాగ్ ఇంటికి ఆమె మేనకోడళ్లలో ఒకరు వెళ్లిన తర్వాత వీణా తప్పిపోయిన వ్యక్తి నివేదిక దాఖలు చేయబడింది. రింపుల్ తన కజిన్‌ను ఇంట్లోకి అనుమతించలేదని, ఆమె తల్లి కాన్పూర్‌కు వెళ్లిందని చెప్పిందని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత జరిగిన విషయాన్ని తన తండ్రి సురేష్‌కుమార్‌కు వివరించగా, ఆమె మిస్సింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీణా అదృశ్యంతో రింపుల్‌కు ఏదైనా సంబంధం ఉందని కుమార్ తన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశాడు.

## 'నిరాధార మాటలు ఆయనకు అలవాటే' : బీజేపి



కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ నిప్పులు చెరిగారు. దేశ రాజధానిలో గాంధీ మీడియా సమావేశం నిర్వహించిన కొద్ది క్షణాల తర్వాత ఆయన దేశానికి క్షమాపణలు చెప్పాల్సిందేనని, అందుకోసం తాము ఉద్యమం చేపడతామని రవిశంకర్ ప్రకటించారు. మీడియాతో రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలంటూ దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తాం. నిరాధారమైన మాటలు మాట్లాడటం ఆయనకు అలవాటే. యూకేలో తాను చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఒక్క సారి కూడా చెప్పలేదని దుయ్యబట్టారు. ఇలా రాహుల్ ఎంతకాలం దేశాన్ని తప్పుదోవ పట్టిస్తారని, అమెరికా, యూరప్‌లు భారతదేశ ప్రజాస్వామ్య వెనుకబాటుతనాన్ని గమనించాలని బీజేపీ పునరుద్ఘాటిస్తోంది. విదేశాల్లోని భారత ప్రజాస్వామ్యాన్ని విమర్శిస్తూ భారతీయుల మనోభావాలను కించపరచడం ఆయనకు అలవాటేనని బీజేపీ నేత ధ్వజమెత్తారు. చైనాతో రాహుల్‌కున్న 'గాఢమైన అనుబంధం'భావాన్ని ప్రశ్నిస్తూ, రాహుల్ గాంధీ భారత విదేశాంగ విధానంపై తనకున్న సమాచారాన్ని పునఃపరిశీలించుకోవాలని, ఆ రంగంలో అనుభవం లేని వ్యక్తి' అని ప్రసాద్ అన్నారు.

## రాహుల్ రభసతో ఆక్స్‌ఫర్డ్‌తో వరుణ్ నో!

లండన్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటులో దుమారం రేగుతున్న తరుణంలో బీజేపీ నేత వరుణ్ గాంధీ ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని తిరస్కరించారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇండియా సరైన మార్గంలో పయనిస్తోందా?" అనే అంశంపై చర్చలో పాల్గొనాలంటూ పూర్వవిద్యార్థి అయిన వరుణ్‌ను ఆక్స్‌ఫోర్డ్ యూనివర్శిటీ ఆహ్వానించింది. అంతర్జాతీయ వేదికపై దేశీయ సవాళ్ల గురించి మాట్లాడటంలో ఎలాంటి మెరిట్ కానీ, ఔచిత్యం కానీ తనకు కనిపించ లేదని, ఇది "అగౌరవప్రదమైన చర్య" అని ఫిలిబిత్ ఎంపీ వరుణ్ గాంధీ అన్నారు. మోదీ సారథ్యంలో ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా పోతోందంటూ వరుణ్ గాంధీ కజిన్ రాహుల్ గాంధీ ఇటీవల లండన్‌లో వ్యాఖ్యలు చేసిన క్రమంలో అక్స్‌ఫోర్డ్ యూనివర్శిటీ ఆహ్వానాన్ని వరుణ్ తోసిపుచ్చడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాహుల్ వ్యాఖ్యల దుమారంతో బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇంతవరకూ ఎలాంటి సభా కార్యక్రమాలకు నోచుకోవడం లేదు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పాకిస్థాన్‌ను అన్నివైపుల నుంచి తుపాను ముంచెత్తుతోంది. అన్ని రాజకీయ పార్టీలు ఒకదగ్గర కూర్చొని సమస్యలను పరిష్కరించుకునే స్థితిలో లేవు. ఆర్థికంగా సంక్షోభంలో ఉన్నాం.

- బిలావల్ భుట్టో జర్దారీ, విదేశాంగమంత్రి



# పార్టీ నియంత్రణలోనే పాలన!

## చైనా ప్రభుత్వం కీలుబొమ్మే!



బీజింగ్ - మొత్తం ఆర్థిక, సాంకేతిక రంగాలపై ఓవర్‌హాల్ ఫైనాన్స్, టెక్నాలజీపై చైనా కమ్యూనిస్ట్ పార్టీ (సీపీపీ) నియంత్రణను పెంచుతోంది. విధాన రూపకల్పనలో ప్రభుత్వ బ్యూరోక్రసీపై పార్టీ ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేస్తోంది. గత సోమవారం బీజింగ్‌లో జరిగిన చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస ముగింపు కార్యక్రమానికి చైనా నాయకుడు జి జిన్‌పింగ్ ఎడమవైపు వచ్చినప్పుడు చప్పట్లు కొడుతూ ప్రతినిధులు హర్షాతిరేకాలు ప్రకటించారు. తన పాలన బ్రాండ్‌ను పెంపొందించుకోవడానికి నాయకుడు జి జిన్‌పింగ్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఫైనాన్స్, సామాజిక వ్యవహారాలు, సాంకేతిక అభివృద్ధిని నిర్వహించడంలో తన పాత్రను బలోపేతం చేసే విస్తృత సమగ్రతను పార్టీ ఆవిష్కరించింది. గురువారం సాయంత్రం రాష్ట్ర మీడియా ప్రచురించిన సుదీర్ఘ ఆదేశం కొత్త పార్టీ ఏజెన్సీల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న కొన్ని సంస్థల పునర్నిర్మాణం గురించి వివరించింది. విధాన రూపకల్పనలో ప్రభుత్వ బ్యూరోక్రసీపై పార్టీ ఆధిపత్యాన్ని బలపరిచే మార్పులు స్పష్టంగా కనిపించాయి. కేంద్రీకృత, ఏకీకృత నాయకత్వాన్ని పరిపాలించడానికి, అమలు చేయడానికి పార్టీ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈ బలోపేత లక్ష్యమని మీడియా పేర్కొంది. దీని ప్రకారం చైనా ఆర్థిక వ్యవస్థను నిర్వహించడానికి రెండు కొత్త పార్టీ సంస్థల ఏర్పాటు ఉన్నట్లు విశదమవుతోంది. సాంకేతిక ఆధిపత్యం కోసం చైనా పుష్‌ను నడిపించడం, పౌర సమూహాలు, సాధారణ ప్రజలను నిమగ్నం చేయడం, హాంకాంగ్, మకావు భూభాగాలను నిర్వహించడం వంటి కొత్త ఏజెన్సీలను కూడా పార్టీ సృష్టిస్తుంది. తన ఆధిపత్య నిరంకుశ శైలికి వ్యతిరేకంగా ఎదురుదెబ్బలు తగిలినా కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలోని బలమైన, కేంద్రీకృత నాయకత్వానికి సంబంధించి రాజీ పరిస్థితే కనిపించడం లేదు. క్లి కఠినమైన కోవిడ్ నియంత్రణలకు వ్యతిరేకంగా నవంబర్‌లో భారీ నిరసనలు కూడా జరిగాయి. తన ఎజెండాకు ఆటంకం కలిగించడానికి కింది స్థాయి అధికారుల మధ్య బ్యూరోక్రాటిక్‌పై నిందలు వేయడానికి కూడా వెనకాడలేదు. పార్టీ సీనియర్ అధికారులు ఫిబ్రవరి చివరిలో మొత్తం పునర్నిర్మాణ ప్రణాళికను ఆమోదించారు. రాష్ట్ర సంస్థల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన ప్రణాళికలోని భాగాలు గతవారం చైనా వార్షిక శాసన సభ సందర్భంగా ఆవిష్కృతమయ్యాయి. ఇక్కడ చట్టసభ సభ్యులు ఆ మార్పులను రబ్బర్ స్టాంప్ చేశారు. దేశాన్ని ఆధునీకరించడం మరియు జాతీయ పునరుజ్జీవనాన్ని అందించే అవసరాలకు పూర్తిగా సరిపోని చైనా పాలనా సంస్థలను నవీకరించడానికి మార్పులు అవసరమని ఆదేశం పేర్కొంది. ఈ సంవత్సరం చివరి నాటికి కేంద్ర స్థాయి మార్పులను పూర్తి చేయాలని మరియు 2024 చివరి నాటికి స్థానిక స్థాయి పునర్నిర్మాణాన్ని పూర్తి చేయాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది.

## జాతీయ ఐక్యత కోసం చేయి కలుపుదాం: పాక్‌లో పాలకప్రతిపక్షాలు

ఇస్లామాబాద్ - నగదు కొరత ఉన్న దేశ సవాళ్లను పరిష్కరించడానికి రాజకీయ నాయకత్వంలో జాతీయ ఐక్యత కోసం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం పిలుపునిచ్చారు. కొనసాగుతున్న రాజకీయ, ఆర్థిక సంక్షోభాల పరిష్కారానికి సంభాషణ కోసం బహిష్కృత ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ఉపశమనం పొడిగించిన ఒకరోజు తర్వాత. సెనేట్‌లో స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన సెషన్‌లో షరీఫ్ మాట్లాడుతూ రాజకీయ స్థిరత్వం లేకుండా ఆర్థిక స్థిరత్వం సాధించలేమని అన్నారు. చాలా క్లిష్ట సవాళ్లను దేశం ఎదుర్కొంటున్న దశలో తాము అధికారాన్ని చేపట్టామని, ఈ నేపథ్యంలోనే ఐఎంఎఫ్‌తో ఒప్పందం చేసుకున్నామని, కానీ ఆ షరతులు, నిబంధనలు పాటించలేకపోయామని ఆయన చెప్పారు. ఇది పాకిస్థాన్ ప్రతిష్ఠను, విశ్వాసాన్ని మరింత దెబ్బతీసిందన్నారు. ఐఎంఎఫ్‌తో కిందిస్థాయి ఒప్పందం త్వరలో కుదురుతుందని చెప్పారు. మెరుగైన పాకిస్థాన్ కోసం అన్ని పార్టీలు తమ లక్ష్యాలను సమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన పిలుపునకు పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ ఛైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ కూడా సానుకూలంగా స్పందించారు. దేశా భ్యున్నతి, ప్రయోజనం, ప్రజాస్వామ్యం కోసం తాను 'ఎవరితోనైనా మాట్లాడటానికి', "ఏ త్యాగానికైనా సిద్ధమే'నని చెప్పారు.

## రుణదాతలకు 'పారదర్శక' హామీ: శ్రీలంక



కొలంబో - దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడంలో పారదర్శకత పాటిస్తామని శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే హామీ ఇచ్చారు. రుణదాతలందరినీ సమానస్థాయిలో పరిగణిస్తామని, సమానమైన భారం-భాగస్వామ్యానికి దేశ అధికారిక ద్వైపాక్షిక రుణదాతలకు హామీ ఇచ్చారు. భారత్, చైనా, జపాన్ సహా దేశ రుణదాతలను ఉద్దేశించి అధ్యక్షుడు విక్రమసింఘే బహిరంగ లేఖలో, సర్వత్రా సమానమైన భారాన్ని పంచుకోవడం, చికిత్స సారూప్యతను నిర్ధారించడానికి అవసరమైన రక్షణలు తీసుకుంటామని చెప్పారు. సమానమైన భారాన్ని పంచుకోవడం, చికిత్స సారూప్యతను నిర్ధారించడానికి తగిన రక్షణలు తప్పనిసరిగా ఉండాలని అర్థం చేసుకున్నాం. అందుకు అంగీకరిస్తున్నాం. సమస్యపై ఏదైనా చట్టబద్ధమైన ఆందోళనను తగ్గించడానికి చేయగలిగే కట్టుబాట్లున్నాయి. ఇతరులకన్నా ముందుంటా'మని మార్చి 14న రాసిన లేఖలో విక్రమసింఘే పేర్కొన్నారు.

## 20న ప్రచండ విశ్వాస పరీక్ష



ఖట్మండు - శుక్రవారం ఉపాధ్యక్ష ఎన్నిక ముగిసిన తర్వాత నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ ప్రచండ మార్చి 20న పార్లమెంట్‌లో విశ్వాస తీర్మానాన్ని నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. పార్లమెంటులో నేపాల్ యొక్క రెండో అతిపెద్ద పార్టీ సీపీఎన్-యుఎంఎల్ ఫిబ్రవరిలో ప్రచండ నేతృత్వంలోని ప్రభుత్వానికి తన మద్దతును ఉపసంహరించుకోవాలని నిర్ణయించిన తర్వాత రెండో రౌండ్ విశ్వాస ఓటు వచ్చింది. రెండు నెలల పాలక సంకీర్ణాన్ని అధ్యక్ష ఎన్నికలు కుదిపేస్తున్నాయి. ప్రచండ, మాజీ ప్రధాని కెపి శర్మ ఓలీ మధ్య పొత్తు విచ్ఛిన్నం కావడానికి ప్రధాన కారణం మావోయిస్టు నాయకుడు నేపాలీ కాంగ్రెస్ (ఎన్‌సి) సీనియర్ అభ్యర్థి రామ్ చంద్ర పౌడెల్‌కు రాష్ట్రపతి పదవికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకోవడమే!. శుక్రవారం ఉపరాష్ట్రపతి ఎన్నిక ముగిసిన తర్వాత మార్చి 20న విశ్వాస తీర్మానం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అధ్యక్ష ఎన్నికలు, ప్రస్తుతం ఈ అంశంపై అధికార ఎనిమిది పార్టీల కూటమి నాయకులతో ప్రచండ సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఎన్‌సి, ఎనిమిది పార్టీల కూటమి మద్దతుతో ప్రచండ నేతృత్వంలోని ప్రభుత్వం పార్లమెంటులో విశ్వాస తీర్మానాన్ని సునాయాసంగా గట్టెక్కుతుందని భావిస్తున్నారు.

## 'ఫస్ట్ రిపబ్లిక్' బెయిలౌట్‌కు 11 మంది బ్యాంకులు చేయూత

న్యూయార్క్ - అమెరికాలోని 11 అతిపెద్ద బ్యాంకులు గురువారం ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్ కోసం 30 బిలియన్ డాలర్ల రెస్క్యూ ప్యాకేజీని ప్రకటించాయి. కాలిఫోర్నియాకు చెందిన బ్యాంక్ ఒక వారం కంటే తక్కువ వ్యవధిలో విఫలమైన మూడో బ్యాంక్‌గా మారకుండా నిరోధించే ప్రయత్నంలో భాగంగా ప్రయత్నిస్తోంది. గతంలో అమెరికాలో ఎన్నడూ లేని విధంతా బ్యాంకింగ్ రంగంలో సంక్షోభం ముదురుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ లాగానే ఖాతాదారులకు ఫస్ట్ రిపబ్లిక్ సేవలు అందిస్తోంది. డిపాజిటర్లు కొన్ని గంటల వ్యవధిలో 40 బిలియన్ డాలర్లు ఉపసంహరించుకునేందుకు ప్రయత్నించడంతో శుక్రవారం విఫలమైంది. డిసెంబర్ 31 నాటికి 176.4 బిలియన్ డాలర్ల డిపాజిట్లను కలిగి ఉన్న ఫస్ట్ రిపబ్లిక్ కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది. ఇతర పేరులేని బ్యాంకులు పెద్ద మొత్తంలో బీమా చేయని డిపాజిట్ల ఉపసంహరణలను చూశాయని బ్యాంకుల సమూహం ధ్రువీకరించింది.

## లొంగిపోతే వారెంట్ నిలుపుదలకు కృషి: జడ్జి వెల్లడి

ఇస్లామాబాద్- పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కోర్టులో లొంగిపోతే అరెస్టు ప్రయత్నాలను ఆపేందుకు న్యాయమూర్తి సిద్ధంగా ఉన్నారు. తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ఖాన్ కోర్టులో లొంగిపోతే అరెస్టు చేయకుండా అడ్డుకుంటామని పాక్ న్యాయమూర్తి గురువారం చెప్పారు. ప్రధాని హోదాలో తాను అందుకున్న బహుమతుల వివరాలను దాచిపెట్టినందుకు ఖాన్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ (ఫీఈసీ) సూచనను విచారిస్తున్నప్పుడు అదనపు జిల్లా, సెషన్స్ (ఏడీఎస్‌జే) జడ్జి జాఫర్ ఇక్బాల్ ఈ వ్యాఖ్యలు చేశారని డాన్ నివేదించింది. సెషన్స్ కోర్టు ఫిబ్రవరి 28న పీటీఐ ఛైర్మన్‌పై అభియోగాలు మోపడానికి సిద్ధంగా ఉంది. అయితే ఆయన అనేక ఇతర కోర్టులకు హాజరు కావాల్సి ఉన్నందున విచారణ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఖాన్ తరపు న్యాయవాది న్యాయమూర్తిని అభ్యర్థించారు. అతని నేరారోపణ గతంలో చాలాసార్లు వాయిదా పడింది. న్యాయమూర్తి ఖాన్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేశారు.